శంకరయ్యకు నివాళులర్పించిన పరకాల మాజీ మున్సిపల్ చైర్మన్ సోదా రామకృష్ణ





# PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd



ఘనంగా కొండ మురళి జన్మదిన వేడుకలు





Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 301 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- శనివారం 25 అక్టోబర్ 2025

## జంగిల్ రాజ్‌పై వందేళ్లయినా చర్చిస్తారు

- ఆర్జెడి గత పాలనపై మోడీ ఘాటు వ్యాఖ్యలు

**పాట్నా,అక్టోబర్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్) :** బిహార్‌లో ఆర్జేడీ 'జంగల్ రాజ్'పై మరో వందేళ్లయినా చర్చ జరుగుతూనే ఉంటుందని ప్రధాని నరేంద్ర మోదీ మిగతా2లో...




## కర్నూలు బస్సు దుర్ఘటనపై చంద్రబాబు సీరియస్


ప్రమాదానికి నిర్లక్ష్యం కారణమైతే చర్యలు తప్పవు

అధికారులు, మంత్రులతో వీడియో కాన్ఫరెన్స్

బస్సుల ఫిట్‌నెస్, సేఫ్టీపై చర్యలకు ఆదేశం

# గమ్యస్థానం చేరకముందే ముగిసిన జీవితాలు

- ప్రైవేటు వోల్వో బస్సులో ఆహుతి అయిన 25 ప్రాణాలు
- తెల్లవారుజామున 3-10 గంటలకు జరిగిన సంఘటన
- సంఘటన స్థలంలో విచారణ చేపట్టిన హెూం మంత్రి అనిత, డిజిపి హరీష్ గుప్తా, జిల్లా కలెక్టర్, ఎస్పీ











**కర్నూలు అక్టోబర్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్) :-** మరి కొన్ని గంటల్లో గమ్యస్థానం చేరుకుంటామని హాయిగా కళ్ళు మూసి నిద్రపోయిన ప్రయాణికులు ఉన్నటుండి బస్సుకు నిప్పంటుకొని ఆ బస్సు మంటల్లోనే కాలి బూడిదయ్యారు... మరికొందరు ప్రమాదాన్ని గ్రహించి అత్యవసర ద్వారం పగలగొట్టి ప్రాణాలతో బయటపడ్డారు శుక్రవారం ఉదయం 3:10లకు జరిగిన సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. హైదరాబాద్ నుండి బెంగళూరుకు బయలుదేరిన కావేరి ట్రావెల్స్ ప్రైవేట్ వోల్వో బస్సు కల్లూరు మండలం చిన్నటేకూరు వద్ద బైకును ఢీకొని తీవ్రంగా మంటలు చెల్లరేగాయి. బస్సు డ్రైవర్, కండక్టర్ దిగి బస్సు కింద పడ్డ స్కూటర్ను తీసేందుకు ప్రయత్నించగా భీకరస్థాయిలో మంటలు చెల్లరేగాయి. ప్రమాదం జరిగిందని గ్రహించిన బస్సులోని మిగతా2లో...

## ఆస్ట్రేలియాలో మంత్రి శ్రీధర్ బాబు పర్యటన




### విక్టోరియా పార్లమెంట్ సందర్శన

**హైదరాబాద్,24 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఆస్ట్రేలియాలో తెలంగాణ ఐటీ పరిశ్రమల శాఖా మంత్రి శ్రీధర్ బాబు పర్యటన కొనసాగుతోంది. ఇందులో భాగంగా విక్టోరియా పార్లమెంట్‌ను మంత్రి సందర్శించారు. ఈ సందర్భంగా శ్రీధర్‌బాబుకు లెజిస్లేటివ్ కౌన్సిల్ గవర్నమెంట్ విప్ లీ తార్లామిస్, పార్లమెంటరీ సెక్రటరీ షీనా వాట్ ఘన స్వాగతం మిగతా2లో...

## జూబ్లీహిల్స్ బరిలో 58మంది అభ్యర్థులు

- తుది జాబితా ప్రకటించిన ఎన్నికల అధికారి
- నియోజకవర్గంలో మొత్తం 4,01,365 మంది ఓటర్లు



**హైదరాబాద్,24 (పిసిడబ్ల్యూ న్యూస్) :** జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నిక బరిలో అభ్యర్థుల తుది జాబితా ఖరారైంది. నవంబర్ 11న పోలింగ్ జరిగే ఉప ఎన్నికలో 58 మంది అభ్యర్థులు పోటీపడుతున్నట్టు రిటర్నింగ్ అధికారి సాయిరాం ప్రకటించారు. మొత్తం 211 మంది అభ్యర్థులు నామినేషన్లు వేయగా 81 మంది అభ్యర్థులు అర్హత పొందారు. మిగతా2లో...

## గురుపురబ్ ఉత్సవానికి సిఎం రేవంత్‌కు ఆహ్వానం




## సెక్యూరిటీ లేకుండా చిక్కడపల్లికి రాగలవా..?


- నిరుద్యోగుల ప్రశ్నలకు సమాధానం చెప్పగలవా
- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గట్టిగా బుద్ధి చెప్పాలి
- బాకీ కార్డు విడుదల సందర్భంగా హరీష్ విమర్శలు



**హైదరాబాద్,అక్టోబర్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్) :** సీఎం రేవంత్ రెడ్డికి దమ్ముంటే పోలీసులు లేకుండా ఒక్కసారి అశోక్‌నగర్, చిక్కడపల్లి లైబ్రరీకి రావాలని సిద్దిపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు సవాల్ విసిరారు. బట్టలూడదీసి ఊడగొడుతారని అంటే ఘాటుగా హరీశ్‌రావు హెచ్చరించారు. కాంగ్రెస్ నిరుద్యోగ బాకీ కార్డు ఆవిష్కరణ కార్యక్రమంలో మాజీ మంత్రి హరీశ్ రావు మాట్లాడారు. ఇచ్చిన మాట నిలుపుకో అని బాకీ కార్డులు రేవంత్ రెడ్డిని ప్రశ్నిస్తున్నాయి. ఎన్నికల ముందు వేడుకున్నడు, వాడుకున్నడు. అధికారంలోకి వచ్చాక వదిలేసారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలతో అశోక్ నగర్, సరూర్ నగర్ స్టేడియంలో మీటింగులు పెట్టించారు. ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి అని మాయ మాటలు చెప్పారు. మోసం చేసారు అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వడం లేదు గానీ, రెండు నెలల ముందే మద్యం నోటిఫికేషన్లు ఇచ్చిండు. జాబ్ క్యాలెండర్ అని జాబ్ లెస్ క్యాలెండర్ విడుదల చేసారు. జాబ్ క్యాలెండర్‌లో చెప్పినట్లు మిగతా2లో...

## అంగన్‌వాడీ కేంద్రాలకు సక్రమంగా సరకులు

- సంక్షేమశాఖ అధికారులకు మంత్రి సీతక్క ఆదేశాలు



**హైదరాబాద్,అక్టోబర్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్) :** అంగ న్వాడీ కేంద్రాలకు సరకుల సరఫరా నిర్వహణలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని మంత్రి సీతక్క ఆదేశించారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులతో తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో మంత్రి సీతక్క శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. పాలు, గుడ్లు, పప్పు, మంచి నూనే, బాలామృతం, మురుకులు, బియ్యం సరఫరాపై జిల్లాల వారిగా మంత్రి సీతక్క సమీక్ష చేశారు. మహిళా శిశు సంక్షేమ శాఖ పరిధిలో అమలవుతున్న పథకాల ప్రగతిని మంత్రి సీతక్క సమీక్షించారు. పలు జిల్లాల్లో సరకుల సరఫరా ఆశించిన మేర లేకపోవడంపై కాంట్రాక్టర్లపై మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో మాదిరిగా మిగతా2లో...

## తమిళనాడులోనూ 'సర్'.. హైకోర్టుకు తెలిపిన ఈసీ



## కర్నూలు ఘోర బస్సు ప్రమాదంపై వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రగాఢ సంతాపం

**అమరావతి,అక్టోబర్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్) :** కర్నూలు ఘోర బస్సు ప్రమాదంపై వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశా రు. ఈ ఘటన తనను ఎంతో కలిచి వేసిందని ట్విట్టర్‌లో పేర్కొన్నారు. కర్నూలు శివారు చిన్నటేకూరు వద్ద హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు దగ్ధమైన ఘటనలో 19 మంది సజీవ దహనం అత్యంత విషాదకరమని అన్నారు.మృతుల కు టుంబాలకు ప్రగాఢ సంతాపం తెలిపారు. క్షతగాత్రులకు రాష్ట్ర ప్రభుత్వం మెరుగైన వైద్యం అందేలా చూడాలని, మృతుల కుటుంబాలను ఆదుకోవాలని కోరారు.

**19 మంది సజీవదహనం..**

కావేరి ట్రావెల్స్‌కు చెందిన వోల్వో బస్సు (DD01N 9490) హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తుండగా శుక్రవారం తెల్లవారుజామున 3.30 గంటల సమయంలో కర్నూలు శివారు చిన్నటేకూరు సమీపంలో ఓ బైకును ఢీకొట్టింది. దీంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. క్రమంగా అవి బస్సు మొత్తానికి విస్తరించడంతో భారీగా అగ్నికీలలు చెలరేగాయి. చూస్తుండగానే బస్సు మొత్తం అగ్నికి ఆహుతైంది. అంతా నిద్రిస్తున్న సమయంలో ప్రమాదం జరగడంతో బస్సులో ఉన్న 42 మందిలో 19 మంది సజీవదహనమయ్యారు. మిగతా ప్రయాణికులు ఎమర్జెన్సీ డోర్ నుంచి బయటపడ్డారు. సమాచారం పోలీసులు, ఎస్‌డీఆర్ఎఫ్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. అయితే అప్పటికే బస్సు పూర్తిగా దగ్ధమైంది. గాయపడిన వారిని కర్నూలు జీజీహెచ్‌కు తరలించారు. వారిలో ఎవరికీ ప్రాణాపాయం లేదని పోలీసులు తెలిపారు. ప్రమాదం తర్వాత ఘటనా స్థలం నుంచి ట్రావెల్స్ బస్సు డ్రైవర్, సిబ్బంది పరారయ్యారు. ప్రయాణికుల్లో ఎక్కువ మంది హైదరాబాద్ నగరానికి చెందిన వారు ఉన్నట్లు సమాచారం.

# వేమూరి కావేరి ట్రావెల్స్ అక్రమాలు

**డయ్యూ డమన్లో రిజిస్ట్రేష్..ఆల్టరేషన్**

**సీటింగ్ బస్సును స్లీపర్ బస్సుగా మార్పు**

**తెలుగు రాష్ట్రాల్లో తిప్పుతూ దందా**




**హైదరాబాద్,అక్టోబర్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్) :** కర్నూలు బస్సు ప్రమాద ఘటనలో 19 మందిని విగత జీవులుగా చేసిన వేమూరి కావేరి ట్రావెల్స్ అక్రమ బాగోతం తేటతెల్లం అయ్యింది. ఆ సంస్థ నిర్వహించిన ఈ బస్సు సీటింగ్ క్యారీయరే కానీ స్లీపర్ సర్వీస్ కాదని తేలింది. వేమూరి కావేరి ట్రావెల్స్ పేరిట హైదరాబాద్, చెన్నై, బెంగళూరు విశాఖపట్నం రూట్‌లలో టూరిస్టు పర్మిషన్లతో పర్యాటక ప్రాంతాలకు బస్సులను తిప్పే సంస్థగా నమోదైంది. తెలంగాణకు చెందిన హెబ్రాన్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఈ బస్సును 2018లో కొనుగోలు చేసి 2023 వరకు నిర్వహించింది. ఆ తర్వాత వేమూరి వినోద్ కమార్ ఈ బస్సును కొనుగోలు చేసి తీసుకుని కేంద్ర పాలిత ప్రాంతమైన డయ్యూ డామన్‌లో తిరిగి రిజిస్ట్రేషన్ చేశారు. ఇక్కడే వేమూరి కావేరి సంస్థ అక్రమానికి తెరలేపింది. తెలుగు రాష్ట్రాల్లో రిజిస్ట్రేషన్ చేస్తే అధికారులు కొంత కఠినంగా ఉంటారన్న అంచనాతో డయ్యూ డామన్‌లో చేశారు. వాస్తవానికి ఈ సంస్థ ప్రధాన కార్యాయం ప్రకాశం జిల్లా ఒంగోలులో ఉంది. డయ్యూ డామన్‌లో ఆల్ ఇండియా పర్మిట్ తీసుకున్న కావేరి ట్రావెల్స్ .. ఒడిశాలోని రాయగడలో అల్టేషన్, ఫిట్‌నెస్ చేయించుకున్నారు. రాయగడ అధికారులు అల్టేషన్, ఫిట్‌నెస్ మంజూరు చేసేటప్పుడు బస్సు సామర్థ్యం, సీటింగ్ వివరాలను స్పష్టంగా పొందుపరిచారు. కేవలం ప్రమాదానికి గురైన బస్సుకు 43 సీట్ల సీటింగ్ పర్మిషన్ మాత్రమే ఇచ్చారు. కానీ కావేరి ట్రావెల్స్ సంస్థ స్లీపర్ క్యారీయర్‌గా మార్చింది. ఇలా మార్చడం బస్సు సామర్థ్యాన్ని అధిగమించడమే. డయ్యూ డామన్‌లో సీటింగ్ సామర్థ్యం ఉన్న బస్సు రవాణా పన్ను ఒక్క సీటుకు రూ.450 మాత్రమే అదే స్లీపర్ సీటు అయితే రూ.800 అవుతుంది. తెలుగు రాష్ట్రాల్లో ఈ ఛార్జీలు చాలా ఎక్కువ. తెలుగు రాష్ట్రాల్లో ఒక్క సీటుకు రూ.4500 పన్ను చెల్లించాలి. అదే స్లీపర్ సీటుకు అయితే రూ.12వేల చొప్పును ప్రభుత్వానికి ట్యాక్స్ చెల్లించాలి. ఇలా ట్యాక్స్‌లను ఎగవేసేందుకే వేమూరి కావేరి ట్రావెల్స్ సంస్థ అక్రమ రిజిస్ట్రేషన్, ఆల్టేషన్ చేయించింది.

## జూబ్లీహిల్స్ బరిలో 58మంది అభ్యర్థులు

(మొదటి పేజీ తరువాయి)

వారిలో వివిధ పార్టీలకు చెందిన అభ్యర్థులు, పలువురు స్వతంత్రులు మొత్తం 23 మంది నామినేషన్లను ఉపసంహరించుకోగా.. 58 మంది పోటీలో ఉన్నట్లు ఆర్వో వెల్లడించారు. ఇంత మంది పోటీ చేయడం జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ చరిత్రలో ఇదే తొలిసారి. 2009 ఎన్నికల్లో 13 మంది, 2014 ఎన్నికల్లో 21 మంది, 2018 ఎన్నికల్లో 18 మంది పోటీపడగా.. 2023లో జరిగిన ఎన్నికల్లో 19 మంది అభ్యర్థులు పోటీపడ్డారు. వారిలో భారత రాష్ట్ర సమితి అభ్యర్థి మాగంటి గోపీనాథ్ విజయం సాధించారు. అయితే, ఆయన మరణంతో ఉప ఎన్నిక రావడంతో ఈసారి పోటీలో ప్రధాన పార్టీలతోపాటు పెద్ద సంఖ్యలో స్వతంత్రులు, విద్యార్థి సంఘాల నాయకులు, రైతులు బరిలోకి దిగారు. పెద్ద సంఖ్యలో నామినేషన్లు దాఖలవ్వడం చర్చనీయాంశంగా మారింది. నామినేషన్ల పరిశీలనతోపాటు ఉపసంహరణ వరకు క్షణక్షణం ఉత్కంఠను రేకెత్తిస్తున్న ఈ ఉపఎన్నికలో చివరకు 58 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు.పలువురు అభ్యర్థులు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికను తమ ఉద్యమానికి వేదికగా మలచుకునేందుకు, తమ సమస్యలను ఫోకస్ చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. వివిధ కారణాలు పేర్కొంటూ నామినేషన్లు దాఖలు చేశారు. దాఖలుకు ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు రూ.5 వేలు, ఇతరులు రూ.10 వేలు చెల్లించిమరీ నామినేషన్లు వేశారు. ప్రధానంగా ప్రాంతీయ రింగు రోడ్డు భూసేకరణ నిర్వాసితులు ప్రభుత్వ తీరును నిరసిస్తూ.. తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ వేశారు. 12 మంది ప్రస్తుతం రంగంలో ఉన్నారు. యాచారం ఫార్మాసిటీ భూ నిర్వాసితులు 10 మంది దాఖలు చేశారు. తగిన పరిహారం ఇవ్వలేదని, భూములు తిరిగి అప్పగించాలనేది వారి డిమాండ్. ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ ఒక సామాజిక వర్గం తరఫున 10 మంది నామినేషన్ వేశారు. ఉద్యోగ నియామక ప్రకటనలు లేవని నిరసిస్తూ నిరుద్యోగ జేఏసీ తరఫున 13 మంది నామినేషన్లు సమర్పించారు. పింఛన్లు సక్రమంగా రావడం లేదని పెన్షన్‌దారుల తరఫున 9 మంది సీనియర్ సిటిజన్లు నామినేషన్లు వేశారు. తెలంగాణ ఉద్యమకారుల తరఫున ఒకరు సమర్పించారు. ఇదిలావుంటే జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఓటర్ల తుది జాబితాను జిల్లా ఎన్నికల అధికారి ఆర్.వి.కర్ణన్ ప్రకటించారు. ఉపఎన్నికపై శుక్రవారం ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలో మొత్తం 4,01,365 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో 2,08,561 మంది పురుషులు, 1,92,779 మంది మహిళలు. ఎన్నికల నోటిఫికేషన్ తర్వాత జూబ్లీహిల్స్‌లో 2,383 మంది ఓటర్లు పెరిగారు. తనిఖీల్లో భాగంగా ఇప్పటి వరకు రూ.2.84 కోట్లు స్వాధీనం చేసుకున్నాం. రూ.3.69 లక్షల విలువ చేసే 512 లీటర్ల మద్యం పట్టుబడింది. ఉప ఎన్నిక బరిలో 58 మంది అభ్యర్థులు ఉన్నందున ఒక్కో పోలింగ్ బూత్‌లో.. నాలుగు బ్యాలెట్ యూనిట్స్, ఒక వీవీ ప్యాట్ వినియోగిస్తాం అని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు.

## సెక్యూరిటీ లేకుండా చిక్కడపల్లికి రాగలవా..?

(మొదటి పేజీ తరువాయి)

ఒక్క నోటిఫికేషన్ అయినా ఇచ్చారా రేవంత్ రెడ్డి. 2 లక్షల ఉద్యోగాలు, జాబ్ క్యాలెండర్, మెగా డీఎస్సీ బోగస్. రాజీవ్ యువ వికాసం వికసించకముందే వాడిపోయింది. జూన్ 2 నాడు 5 లక్షల మంది నిరుద్యోగులకు యువ వికాసం కింద సాయం చేస్తం అన్నడు. మాటలు బోగస్ హామీలు బోగస్ అయ్యాయని హరీశ్‌రావు మండిపడ్డారు. రేవంత్ రెడ్డి కళ్లు తెరిపించేందుకు మీ చేతిలో అవకాశం ఉంది. కొంత మంది నిరుద్యోగులు కూడా నామినేషన్లు వేసారు. కాంగ్రెస్ పార్టీని చిత్తుగా జూబ్లిహిల్స్‌లో ఓడించాలె. ఆనాడు కాంగ్రెస్‌ను గెలిపించేందుకు బస్సు యాత్ర చేసారు. కాంగ్రెస్‌కు సురుకు పుట్టాలంటే జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీని ఓడించేందుకు నిరుద్యోగులు దండు కట్టాలె. నిరుద్యోగ యువకులే కాంగ్రెస్‌ను ఓడించారనే విషయం రాహుల్ గాంధీకి అర్థం కావాలె. తనతప్పు తాను తెలుసుకునేందుకు మనం కాంగ్రెస్‌ను ఓడించాలె అని హరీశ్‌రావు పిలుపునిచ్చారు. విద్యా శాఖ మంత్రిగా, మున్సిపల్ మంత్రిగా, హోం మంత్రిగా, ముఖ్యమంత్రిగా సీఎం రేవంత్ రెడ్డి ఫెయిల్ అయ్యాడని హరీశ్‌రావు తీవ్రంగా విమర్శించారు. కలెక్షన్ల మంత్రిగా, వసూళ్ల మంత్రిగా మాత్రం పాస్ అయిపోయిండు అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. జీవో 29, జీవో 55పై నేను ఆనాడు అసెంబ్లీలో గట్టిగా మాట్లాడాను. భట్టి గారు దళిత మంత్రిగా ఉన్నారు మీరైనా పట్టించుకోండి అంటే పట్టించుకోలేదు. జాబులు నింపండి అంటే జేబులు నింపుకుంటున్నరు. గల్లా పెట్టెలు నింపుకుంటున్నరు. విద్య రాని వ్యక్తి విద్య శాఖ మంత్రి. అతి ఎక్కువ క్రిమినల్ కేసులు ఉన్న వ్యక్తి హోం మంత్రిగా ఉన్నారని హరీశ్‌రావు విమర్శించారు. మా ప్రభుత్వం టీఎస్ ఐపాస్ ద్వారా పెద్ద ఎత్తున పెట్టుబడులను ఆకర్షించింది. నేడు ఈ ప్రభుత్వం మంత్రులు, ముఖ్యమంత్రి గన్నులు పెట్టి బెదిరిస్తున్నరు. రేవంత్ రెడ్డి గన్ ఇచ్చి పంపించాడు అని మంత్రి కుమార్తె చెప్పింది. ఐఏఎస్ ఆఫీసర్ వీఆర్ఎస్‌తో మధ్యలోనే వెళ్లిపోతున్నడు. లక్షా 64వేల ప్రభుత్వ ఉద్యోగాలను బిఆర్ఎస్ ఇచ్చింది. గ్రూప్ 1, గ్రూప్ 2 ఆలస్యం అయ్యింది. 5 శాతం లోకల్ రిజర్వేషన్ సాధించాం. నోటిఫికేషన్లు ఇచ్చింది బిఆర్ఎస్, పరీక్ష పెట్టింది బిఆర్ఎస్, ఫిజికల్ టెస్టు పెట్టింది బిఆర్ఎస్, ఎంపిక చేసింది బిఆర్ఎస్. నియామకపత్రాలు ఇచ్చింది రేవంత్. దీంతో 60వేల ఉద్యోగాలు ఇచ్చినా అని ప్రచారం చేసుకుంటున్నడు రేవంత్ రెడ్డి అని హరీశ్‌రావు మండిపడ్డారు.

## తమిళనాడులోనూ 'సర్'.. హైకోర్టుకు తెలిపిన ఈసీ

**బీహార్,అక్టోబర్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్) :**బీహార్‌లో కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ రాజకీయంగా తీవ్ర దుమారం రేగిన విషయం తెలిసిందే. దీనిపై ప్రతిపక్షాలు అభ్యంతరం వ్యక్తం చేశాయి. 'సర్'కు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టాయి. ఎస్ఐఆర్ పేరుతో బీహార్‌లో పెద్ద ఎత్తున ఎన్నికల రిగ్గింగ్ జరుగుతోందని ఆరోపించాయి. అయితే, ప్రతిపక్షాల ఆరోపణలను ఈసీ తీవ్రంగా ఖండించింది.అక్రమ వలసదారులను తొలగించడంతో పాటు ఓటరు జాబితాల సమగ్రతను కాపాడడమే సర్ ప్రాథమిక లక్ష్యమని ఈసీ పేర్కొంటున్నది. అంతేకాదు, దశలవారీగా దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ చేపట్టనున్నట్లు ఇటీవలే ఈసీ ప్రకటించిన విషయం తెలిసిందే. అందుకు అనుగుణంగానే తమిళనాడులోనూ 'సర్' నిర్వహించనున్నట్లు ఈసీ తాజాగా తెలిపింది. ఒక వారం రోజుల్లో రాష్ట్రంలో ఇది ప్రారంభం అవుతుందని శుక్రవారం మద్రాస్ హైకోర్టుకు తెలిపింది.అస్సాం, కేరళ, పుదుచ్చేరి, తమిళనాడు, పశ్చిమబెంగాల్ శాసనసభలకు 2026లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. ఇప్పటికే బిహార్‌లో సర్ ప్రక్రియ పూర్తయ్యింది. 7.472 కోట్ల పేర్లతో తుది జాబితాను సెప్టెంబర్ 30న ఈసీ ప్రచురించింది. అన్ని రాష్ట్రాల్లో ఓటర్ల జాబితాల సవరణను ప్రారంభించే పని జరుగుతోందని.. ప్రారంభంపై తుది నిర్ణయం ఎన్నికల కమిషన్ తీసుకుంటుందని ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ఇటీవలే తెలిపారు.

## జంగిల్ రాజ్‌పై వందేళ్లయినా చర్చిస్తారు

(మొదటి పేజీ తరువాయి)

వ్యాఖ్యానించారు. ప్రతిపక్షాలు తమ దురాగతాలను దాచిపెట్టేందుకు ఎంత ప్రయత్నించినా.. ప్రజలు క్షమించరన్నారు. ప్రతిపక్షాలది 'మహాగర్‌బంధన్' కాదని.. 'లఠ్‌బంధన్ అంటే నేరస్థుల కూటమి అని విమర్శించారు. ఆ పార్టీల నేతలంతా బెయిల్‌పై బయట తిరుగుతున్నవారేనని పేర్కొన్నారు. 'మేరా బూత్ సబ్‌సే మజ్‌బూత్: యువ సంవాద్' ఆడియో కాన్ఫరెన్స్‌లో ప్రధాని మోదీ ఈ మేరకు ప్రసంగించారు.బిహార్‌లో ఆర్జేడీ పాలనలో సాగిన అకృత్యాలపై నేటి తరం యువకులకు అవగాహన కల్పించేలా భాజపా (ఃఏఖ) శ్రేణులు చొరవ తీసుకోవాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. దేశంలో ఎన్డీయే సర్కారు నేతృత్వంలో అభివృద్ధి మహాయజ్ఞం జరుగుతోందన్నారు. బిహార్ సైతం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందన్నారు. కేంద్రం, రాష్ట్రంలో స్థిరమైన ప్రభుత్వం ఉండటం వల్లే ఇది సాధ్యమైందని చెప్పారు. అందుకే.. స్థానిక యువత సైతం 'వేగంగా దూసుకెళ్తోంది బిహార్.. మరోసారి ఎన్డీయే సర్కార్' అని నినదిస్తున్నట్లు తెలిపారు. ప్రతిపక్ష నేతలకు తమలో తాము ఎలా పోట్లాడాలో, స్వప్రయోజనాలను ఎలా కాపాడుకోవాలో మాత్రమే తెలుసు. బిహార్‌ను ఆటవిక రాజ్యం నుంచి బయటకు తీసుకొచ్చేందుకు, శాంతిభద్రతలను నెలకొల్పేందుకు సీఎం నీతీశ్‌కుమార్, ఎన్డీయే నేతలు ఎంతో కృషి చేశారు. స్థానికంగా మావోయిస్టులను నిర్మూలించే దిశగా ప్రభుత్వం వేగంగా ముందుకు సాగుతోంది. రాష్ట్రంలో టెక్నాలజీ, స్టార్టప్ హబ్‌లను సృష్టించాల్సిన అవసరం ఉంది. ఈ ఎన్నికలు రాష్ట్ర చరిత్రలో సరికొత్త అధ్యాయాన్ని లిఖిస్తాయి. యువత కీలక పాత్ర పోషిస్తుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

## గమ్యస్థానం చేరకముందే ముగిసిన జీవితాలు

(మొదటి పేజీ తరువాయి)

కొందరు ప్రయాణికులు అత్యవసర ద్వారాన్ని పగలగొట్టి ప్రాణాలు అరచేతులు పట్టుకొని బయటకు దూకేశారు. బస్సుకు అంటుకున్న మంటలతో సహాయం అందించలేని పరిస్థితి అక్కడిది. ఆ మంటల్లో చిక్కుకొని ప్రయాణికులు మాంసం ముద్దలా మారిపోయారు. అటువైపుగా వెళ్తున్న వాహనదారులు సమాచారాన్ని ఎవరికి అందించాలో తెలియక అయోమయంలో పడ్డారు. గంటల వ్యవధిలో బస్సు పూర్తిగా కాలి బుడిదై అయిపోయింది. అగ్నిమాపక వాహనం వచ్చేలోపే బస్సు పూర్తిగా మంటల్లో కాలిపోయింది. సంఘటన వివరాలు తెలుసుకున్న హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత, రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి,డీజీపీ హరీష్ గుప్తా, డి ఐ జి కోయ ప్రవీణ్, జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తదితరులు ఉన్నారు.

## కర్నూలు బస్సు దుర్ఘటనపై చంద్రబాబు సీరియస్

**అమరావతి,అక్టోబర్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్) :** కర్నూలు బస్సు ప్రమాద ఘటన నేపథ్యంలో.. ఇతర రాష్ట్రాల రవాణా శాఖ మంత్రులు, అధికారులతో సమగ్ర విచారణకు ఏపీ సీఎం చంద్రబాబు ఆదేశించారు. మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, అధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మృతుల వివరాలు గుర్తించి కుటుంబాలకు తక్షణ సాయం అందించాలని ఆదేశించారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందేలా చూడాలన్నారు. ప్రైవేటు బస్సుల ఫిట్‌నెస్, సేఫ్టీ, పర్మిట్ తనిఖీలకు సీఎం ఆదేశాలు జారీ చేశారు. అన్ని జిల్లాల్లో బస్సుల సాంకేతిక తనిఖీలు చేపట్టాలన్నారు. ప్రమాదానికి నిర్లక్ష్యమే కారణమని తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రమాదానికి గురైన ప్రైవేటు బస్సు రిజిస్ట్రేషన్, ఫిట్‌నెస్, పర్మిట్ వివరాలపై పూర్తి నివేదికను కోరారు.అన్ని జిల్లాల్లో బస్సుల్లో సాంకేతిక తనిఖీలు చేపట్టాలని రవాణా శాఖకు ఆదేశాలు జారీచేశారు. ప్రమాదానికి కారణం.. నిర్లక్ష్యమని తేలితే కఠిన చర్యలు తప్పవని ట్రావెల్స్ బస్సు యాజమాన్యానికి సీఎం హెచ్చరికలు జారీ చేశారు. ప్రజల భద్రతే ప్రభుత్వానికి ప్రాధాన్యత, మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం త్వరితగతిన అందిస్తామని మంత్రి రాంప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు. అధికారులు ఘటనా స్థలానికి వెళ్లి పరిస్థితి సమీక్షిస్తున్నారని సీఎంకు తెలియజేశారు మంత్రి. అలాగే ప్రమాదానికి గురైన ప్రైవేట్ బస్సు రిజిస్ట్రేషన్, ఫిట్‌నెస్, పర్మిట్ వివరాలపై పూర్తి నివేదిక ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. రాష్ట్ర ప్రజల భద్రతపై ఎలాంటి రాజీ ఉండదని సీఎం చంద్రబాబు, మంత్రి రాంప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు.

## గురుపురబ్ ఉత్సవానికి సిఎం రేవంత్‌కు ఆహ్వానం

**హైదరాబాద్,అక్టోబర్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్) :**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసిన పంజాబ్ మంత్రులు సంజీవ్ అరోరా, గుర్మీత్ సింగ్ ఖుడియన్‌లు కలిశారు. పంజాబ్‌లో జరిగే 350వ 'గురుపురబ్' ఉత్సవానికి పంజాబ్ ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రుల ప్రతినిధి బృందం ఆహ్వానం అందచేసింది. ఈ కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు తదితరులు ఉన్నారు. మంత్రుల బృందానికి సిఎం స్వాగతించి శాలువా కప్పి సన్మానించారు.

## ఆస్ట్రేలియాలో మంత్రి శ్రీధర్ బాబు పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

పలికారు. శాసన పక్రియలు, పార్లమెంటరీ గవర్నెన్స్, పబ్లిక్ అకౌంటబిలిటీపై సుదీర్ఘంగా చర్చించారు. పారదర్శకత, జవాబుదారీతనం పెరగాలంటే పౌరుల భాగస్వామ్యం కీలకమని అన్నారు మంత్రి శ్రీధర్ బాబు. టెక్నాలజీ ఆధారిత, పౌర కేంద్రిత పాలన వైపు తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. తెలంగాణ ? విక్టోరియా ఇన్‌స్టిట్యూషనల్ కొలాబరేషన్ పెంచేందుకు చొరవ చూపుతామని మంత్రి తెలిపారు. అలాగే తెలంగాణలో అమలవుతున్న ప్రోగ్రెసివ్ లెజిస్లేటివ్ ప్రాక్టీసెస్, గవర్నెన్స్ రిఫార్మ్స్, డిజిటల్ ఇనీషియేటివ్స్‌ను విక్టోరియా ప్రతినిధులకు మంత్రి వివరించారు.ఇక... రాష్ట్రంపై విక్టోరియా నేతలు ప్రశంసల వర్షం కురిపించారు. తెలంగాణ రోల్ మోడల్ రాష్ట్రం అంటూ కొనియాడారు. ద్వైపాక్షిక సహకారం పెంపొందించేందుకు కృషి చేస్తామని ఈ సందర్భంగా విక్టోరియా ప్రతినిధులు హామీ ఇచ్చారు.

## అంగన్‌వాడీ కేంద్రాలకు సక్రమంగా సరకులు

(మొదటి పేజీ తరువాయి)

సరకుల సప్లైయర్స్ వ్యవహరిస్తే సహించేది లేదని హెచ్చరించారు. సరకుల సరఫరాలో అలసత్వం వహిస్తున్న కాంట్రాక్టర్లకు నోటీసులు ఇచ్చి బ్లాక్ లిస్టులో పెట్టాలని ఆజ్ఞాపించారు. చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పోషకారం అందించడంలో రాజీ పడేది లేదని మందలించారు. లబ్దిదారులకు అసౌకర్యం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హుకుం జారీ చేశారు. చిన్నారుల సంరక్షణ విషయంలో అంగన్వాడీ కేంద్రాల్లో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి సీతక్క దిశానిర్దేశంచేశారు. చిన్నారులు అంగన్వాడీ కేంద్రానికి వచ్చిన సమయం నుంచి వారు వెళ్లే వరకు సిబ్బంది బాధ్యత వహించాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల్లో విద్యుత్ కనెక్షన్, తాగు నీటి సదుపాయం, టాయిలెట్ సౌకర్యాల కల్పన పనులను డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని మార్గనిర్దేశర చేశారు. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారుల సంఖ్య, హాజరు శాతాన్ని పెంచాలని సూచించారు. అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో ప్రతి నెల కనీసం ఒక చిన్నారి చేరేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు మంత్రి సీతక్క. ప్లే స్కూళ్లకు ధీటుగా అంగన్వాడీ సెంటర్లు ఉన్నాయనే భరోసాను తల్లిదండ్రులకు కల్పించాలని మంత్రి సూచించారు. జిల్లా అధికారులు ప్రతి నెలా ప్రోగ్రెస్ రిపోర్టులు పంపించాలని ఆజ్ఞాపించారు. అంగన్వాడీ సిబ్బందికి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేస్తున్నామని ఉద్ఘాటించారు. బాల్య వివాహాలు లేని రాష్ట్రంగా తెలంగాణ ఉండాలని సూచించారు. ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించి బాల్య వివాహాలు జరుగకుండా చూడాలని దిశానిర్దేశర చేశారు. ఈ సమీక్షలో మంత్రి సీతక్కతోపాటు ఆ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, డైరెక్టర్ శృతి ఓజా, తదితరులు పాల్గొన్నారు.

# హసన్‌పర్తిలో అనాధ వృద్ధుల ఆదరణ దినోత్సవం



**హన్మకొండ,అక్టోబర్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** బాలవికాస సాంఘిక సేవా సంస్థ ఆధ్వర్యంలో అనాధ వృద్ధుల ఆధరణ దినోత్సవం వేడుకలను శుక్రవారం హసన్ పర్తి లోని ఇందిరా కాలనీ మినీ కమిటీ హాల్ లో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రోగ్రాం కో..ఆర్డినేటర్ తుమ్మ జ్యోతి కిరణ్ హాజరై, ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ బాలవికాస మహిళా ప్రోగ్రాం నుండి హసన్ పర్తి మండలం లోని వివిధ గ్రామాల నుండి, మరియు ఎల్కతుర్తి మండలంలోని వివిధ గ్రామాల నుండి కొడుకులు బిడ్డలు లేని అనాధ వృద్ధులను గుర్తించి వారి జీవిత మనుగడను గుర్తించి, వారి శ్రేయస్సు కోసం మన బాలవికాస సాంఘిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఒక్కొక్కరికి 2500 రూపాయల ఖర్చుపెట్టి అనాధ వృద్ధులను ఆదరిస్తున్నది మన బాల వికాస, ఇలా రెండు మండలాలలో నుండి మొత్తం వృద్ధుల సంఖ్య 43 మందికి మొత్తం రూపాయలు 10 750 రూపాయల ఖర్చుతో ఈ ప్రోగ్రాం చేయడం జరిగింది ఈ డబ్బులను మన గ్రామాలలో ఉన్న మంచి మనసున్న దాతలను కలిసి ఈ ప్రోగ్రాం గురించి వారికి చెప్పి కొడుకులు బిడ్డలు లేని అనాధ వృద్ధుల పరిస్థితిని వివరించి, వారికి తోచిన విధంగా వారికి ఆర్థిక సహాయం చేయాలని వారిని అడగగా వారు ఇచ్చిన రూపాయలను సేకరించి మనసున్న దాతల సహకారంతో ఈ ప్రోగ్రాం ను ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహించడం జరుగుతుంది అని రెండు మండలాలలో వివిధ గ్రామాల నుండి ఈ అనాధ వృద్ధుల ప్రోగ్రాం కు దాతలు గా మారి ఆర్థిక సహాయం చేసిన వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు ఏ శాంతి, కిరణ్, రవి, పి. మల్లేశం, డాక్టర్లు తేజస్విని, సువర్ణ, బండారి శేఖర్, కృపాకర్, యూనియన్ బ్యాంక్ స్టాఫ్ కుమార్, నరేష్, బాల వికాస మండల కో..ఆర్డినేటర్స్ రమ, శోభ, పద్మ, రూప, మహేశ్వరి, అనాధ వృద్ధులు, వివిధ గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# శంకరయ్యకు నివాళులర్పించిన పరకాల మాజీ మున్సిపల్ చైర్మన్ సోదా రామకృష్ణ





**పరకాల, అక్టోబర్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు, మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా రామకృష్ణ శుక్రవారం పరకాల మున్సిపల్ పరిధిలోని 19వ వార్డు రాజపేట కాలనీకి చెందిన ఏకు కార్తీక్ తండ్రి ఏక్ శంకరయ్య హృదయసంబంధ సమస్యతో కన్నుమూసిన సందర్భంలో, ఆయన స్మరణార్థం నిర్వహించిన ఐదవరోజు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సోదా రామకృష్ణ శంకరయ్య చిత్రపటానికి పూలమాల అర్పించి స్మృతివందనం చేశారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి సాంత్వన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ కౌన్సిలర్ ఏకు రాజు, బొట్ల నరేష్, ఏకు రఘుపతి, రవికుమార్, దేవయ్య, సుధాకర్, రమేష్, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కొండ మురళి జన్మదిన వేడుకలు

● రాస రాజేష్ ఆధ్వర్యంలో కేక్,పండ్లు పంపిణీ



**పరకాల, అక్టోబర్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** పరకాల మండలం కామారెడ్డి పల్లి గ్రామంలో కొండా మురళి వీరాభిమాని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రాస రాజేష్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కొండా అంటేనే మాకు అండ అని కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకునే మహోన్నత వ్యక్తి, మనసున్న మంచి మా నాయకుడు కష్టసుఖాల్లో కార్యకర్తలకు అండగా ఉన్న కొండా మురళి అన్న ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ గ్రామస్తులతో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొండా యువసేన కార్యకర్తలు కొయ్యల అనిల్ కుమార్ కొమ్మిడి మధుకర్ రెడ్డి చిర్ర భద్రయ్య చిర్ర రాజయ్య గోశాల ప్రవీణు పాత రాజు ఎండి గఫర్ తదితరులు పాల్గొన్నారు.

# టెక్నోజియన్ - 2025 ఎన్ఐటి వరంగల్‌లో ఘనంగా ప్రారంభం

**నవోన్నతికి, ఇంజనీరింగ్ విశిష్టతకు వేదికగా చెనాబ్ నదిపై ప్రపంచంలోనే ఎత్తైన రైల్వే వంతెన నిర్మాణంపై లోతైన అవగాహన**







**హన్మకొండ,అక్టోబర్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** జాతీయ సాంకేతిక సంస్థ వరంగల్ (ఎన్ఐటిడబ్ల్యు) వార్షిక సాంకేతిక మహోత్సవం టెక్నోజియన్-2025 ఘనంగా ప్రారంభమైంది. ప్రారంభ కార్యక్రమం అధికారిక 2025 వీడియో తో ప్రారంభమై, గత ఎడిషన్‌ల ముఖ్య ఘట్టాలు మరియు ఈ ఏడాది ప్రధాన కార్యక్రమాల అవలోకనం ప్రదర్శించబడింది. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైనది ప్రొఫెసర్ జి. మాధవి లతా, ఎన్ఐటి వరంగల్ పూర్వ విద్యార్థిని (సివిల్ ఇంజనీరింగ్ విభాగం నుండి ఎం.టెక్ జియోటెక్నికల్ ఇంజనీరింగ్) మరియు భారతీయ విజ్ఞాన సంస్థ బెంగళూరు లో ప్రొఫెసర్. సాంకేతిక ప్రధాన కార్యదర్శి డా. యు. వెంకన్న తన ప్రసంగంలో టెక్నోజియన్ ఉద్దేశ్యాన్ని వివరించారు సృజనాత్మకత, సహకారం, సాంకేతిక ప్రతిభను పెంపొందించడం. ఆయన ప్రాజెక్ట్ ఎక్స్పో, ఉమెన్ ఇన్ టెక్ ఫోరం, మరియు జాతీయ స్థాయి బ్లేజ్ గేమింగ్ అండ్ కోడింగ్ మారథాన్ వంటి ముఖ్య కార్యక్రమాలను హైలైట్ చేశారు. డీన్ (స్టూడెంట్ వెల్ఫేర్) డా. కె. కిరణ్ కుమార్ ముఖ్య అతిథిని హృదయపూర్వకంగా ఆహ్వానించి, విద్యార్థులు మరియు అధ్యాపకుల కృషిని ప్రశంసించారు. 2001లో ప్రారంభమైన టెక్నోజియన్ ప్రస్తుతం దేశంలోని అగ్రగామి విద్యార్థి ఆధారిత సాంకేతిక ఉత్సవాల్లో ఒకటిగా ఎదిగింది. ఈ ఏడాది దాదాపు 7000 మంది విద్యార్థులు వివిధ విద్యాసంస్థల నుండి పాల్గొనడం దీని జాతీయ స్థాయి ప్రభావాన్ని ప్రతిబింబిస్తుంది. ఎస్ఏసీ అధ్యక్షుడు మరియు ఉపాధ్యక్షుడు తమ నాయకత్వానికి ప్రత్యేకంగా ప్రశంసలు అందుకున్నారు. డీన్ (ఫ్యాకల్టీ వెల్ఫేర్) ప్రొఫెసర్ పి. రాధా కృష్ణ టెక్నోజియన్ బృందం చూపిన నిబద్ధత, ప్రొఫెషనలిజాన్ని అభినందించారు. ఎన్ఐటి వరంగల్ డైరెక్టర్, వ్యక్తిగతంగా హాజరు కాలేకపోయినప్పటికీ, వర్చువల్‌గా పాల్గొని విద్యార్థులు, అధ్యాపకులను అభినందించారు ు టెక్నోజియన్ ద్వారా సృజనాత్మకత, నాయకత్వం, నిజజీవిత ఇంజనీరింగ్ ప్రతిభను ప్రోత్సహిస్తున్నందుకు ప్రశంసలు తెలిపారు. కార్యక్రమ అవలోకనం ఈ సంవత్సరం టెక్నోజియన్‌లో: ప్రధాన క్లబ్‌ల ఆధ్వర్యంలో 23 కార్యక్రమాలు విభాగాల సమాజాల ఆధ్వర్యంలో 31 కార్యక్రమాలు విస్తృత శ్రేణి వర్క్‌షాప్‌లు, నిపుణుల ఉపన్యాసాలు, పోటీలు ప్రధాన ఆకర్షణలుబ్లేజ్: జాతీయ స్థాయి గేమింగ్ మరియు కోడింగ్ మారథాన్ షార్క్ ట్యాంక్ 2.0: నవోన్నతం మరియు ఆంత్రప్రెన్యూర్షిప్ ప్రదర్శన రాకెట్ డిజైన్ అండ్ లాంచ్ (లాంచ్‌ప్యాడ్): మోడల్ రాకెట్ల ప్రదర్శన బాంబ్'స్ అవే: రెండు రోజుల్లో నిర్మించిన విమాన నమూనా స్కూప్ స్టాప్: ఐస్‌క్రీమ్ తయారీ పోటీ మెటల్యూషన్: స్వీయ-మరమ్మత్తు పదార్థాలు, స్మార్ట్ అల్లాయ్‌ల ప్రదర్శన భూకంప నిరోధక భవన రూపకల్పన సవాల్ ఇన్ఫార్మల్ ఈవెంట్స్: అన్ని ఇంజనీరింగ్ రంగాలను కవర్ చేసే వినోదాత్మక పోటీలుఈ కార్యక్రమాలు టెక్నోజియన్ యొక్క స్ఫూర్తిని ప్రతిబింబిస్తున్నాయి నవోన్నతి, నాయకత్వం, సృజనాత్మకత, విద్యార్థులకు మరపురాని అనుభవాన్ని అందిస్తున్నాయి. ప్రపంచంలోనే ఎత్తైన చెనాబ్ రైల్వే వంతెనపై ముఖ్య అతిథి ప్రొఫెసర్ జి. మాధవి లతా నిపుణ ఉపన్యాసంటెక్నోజియన్%-%2025 ప్రారంభ కార్యక్రమాలలో భాగంగా, ముఖ్య అతిథి ప్రొఫెసర్ జి. మాధవి లతా, ఎన్ఐటి వరంగల్ పూర్వ విద్యార్థిని మరియు భారతీయ విజ్ఞాన సంస్థ బెంగళూరులో గౌరవనీయ ప్రొఫెసర్, అత్యంత ప్రేరణాత్మక నిపుణ ఉపన్యాసం ఇచ్చారు. ఆమె 17 సంవత్సరాల అనుభవాన్ని పంచుకుంటూ, ప్రపంచంలోనే ఎత్తైన రైల్వే వంతెన ు చెనాబ్ నది వంతెన ు రూపకల్పన, నిర్మాణ ప్రయాణం గురించి లోతైన అవగాహన అందించారు. 359 మీటర్ల ఎత్తులో చెనాబ్ నది పైన నిర్మాణం చేయడం, జమ్మూ-శ్రీనగర్ రైల్వే కలను సాకారం చేయడంలో అత్యంత క్లిష్టమైన దశగా నిలిచిందని ఆమె వివరించారు. వంతెన నిర్మాణంలో ఎదురైన సవాళ్లు ు ఎత్తు, కొండల ఉబుకు, కఠిన భూభాగం, విభిన్నమైన మరియు అసమాన రాతి నిర్మాణం, సన్నిహిత సంధులు, నదీ ప్రవాహం, తీవ్రమైన వాతావరణం, అధిక గాలివేగం, భూకంప ప్రభావం వంటి అంశాలను ఆమె విపులంగా వివరించారు. వంతెన రూపకల్పన నిరంతరంగా పరిణమించిందని, తవ్వకాల సమయంలో బయటపడిన భూభౌతిక పరిస్థితులకు అనుగుణంగా పియర్ పరిమాణాలు, ఫౌండేషన్ రకాలూ, నిర్మాణ అంశాలు సవరించబడ్డాయని ఆమె తెలిపారు. తన ప్రసంగంలో ప్రొఫెసర్ మాధవి లతా ఇంజనీరింగ్ దృఢత, సృజనాత్మకత, మరియు సంక్లిష్ట సమస్యల పరిష్కారంలో సమన్వయ ప్రాముఖ్యతను వివరించారు. రూపకల్పన ఖచ్చితత్వం, స్థలస్థాయి నిర్ణయాలు, బృంద సమన్వయం ు ఈ మూడు అంశాల కలయిక తోనే ఈ మహా ప్రాజెక్ట్ విజయవంతమైందని ఆమె పేర్కొన్నారు. ఈ ఉపన్యాసం విద్యార్థులు, అధ్యాపకుల ను గొప్పగా ప్రేరేపించింది ు సాంకేతిక ప్రతిభ, పట్టుదల, మరియు నిరంతర విద్య యొక్క విలువను మరింత బలపరిచింది. టెక్నోజియన్%-%2025లో ఈ ఉపన్యాసం ప్రధాన ఆకర్షణగా నిలిచి, ఎన్ఐటి వరంగల్ తన పూర్వ విద్యార్థుల విజయాలను స్మరించుకుంటూ అనుభవాత్మక అభ్యాసం, పరిశ్రమ-విద్యా భాగస్వామ్యం, మరియు భారత ఇంజనీరింగ్ ప్రతిభను వేడుక చేసుకునే వేదికగా నిలిచింది.

# పోలీస్ అమర వీరుల త్యాగాలు వృధా కావు

● వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్







**హన్మకొండ,అక్టోబర్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** పోలీస్ అమర వీరుల త్యాగాలు వృధా కావని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. పోలీస్ అమర వీరుల సంస్మరణ దినోత్సవాలను పురస్కరించుకోని వరంగల్ కమిషనరేట్ కార్యాలయములో రక్తదాన శిబిరాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రారంభించారు. ఆర్మ్డ్ రిజర్వ్, ట్రాఫిక్, స్థానిక పోలీస్ స్టేషన్ల అధ్వర్యంలో రెడ్ క్రాస్ రక్తనిధి సహకారంతో పోలీస్ కమిషనరేట్ కార్యాల యంలోని రాణి రుద్రమదేవి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పోలీస్ అధికారులు, సిబ్బంది యువతకు స్ఫూర్తి కలిగించే రీతిలో ఈ రక్తదాన శిబిరంలో ముందుగా వరంగల్ పోలీస్ కమిషనర్ స్వచ్ఛందంగా రక్తందానం చేశారు. అనంతరం ఆర్మ్డ్ రిజర్వ్, లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ విభాగాలకు చెందిన పోలీస్ అధికారులు, సిబ్బందితో పాటు స్థానిక యువత, ఆటో డ్రైవర్లు స్వచ్ఛందంగా రక్తదానం చేసారు. ఈ సందర్భంగా స్వచ్ఛందంగా రక్తదానం చేసిన పోలీస్ అధికారులు, సిబ్బందిని పోలీస్ కమిషనర్ వ్యక్తిగతంగా కలుసుకోని అభినందించడంతో పాటు వారికి పండ్లు, సర్టిఫికేట్లను అందజేసారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీసులు కేవలం శాంతి భద్రతలను పరిరక్షించడమే కాదు సేవా కార్యక్రమాల్లోను ముందు వరసలో వుంటారని, ముఖ్యంగా రక్తదానంపై వున్న అపోహలను నమ్మకుండా ప్రతి ఒక్కరు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని, పోలీస్ సిబ్బంది తమ వ్యక్తిగత ఆరోగ్యం పట్ల దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిపి అంకిత్ కుమార్, అదనపు డిసిపిలు రవి, సురేష్ కుమార్, శ్రీనివాస్, ఏసీపీలు అనంతయ్య, సురేంద్ర, సత్యనారాయణ, నాగయ్య, జాన్ నర్సింహులు, జితేందర్ రెడ్డి,ఆర్.ఐలు సతీష్, శ్రీధర్, చంద్రశేకర్, శ్రీనివాస్, స్పర్జన్, రాజ్, హన్మకొండ రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకు ప్రతినిధులు డా. విజయ్ చందర్ రెడ్డి, ఇ. వి శ్రీనివాస్ రావు, రమణ రెడ్డితో పాటు పోలీస్ యూనిట్ వైద్యులు, ఇతర పోలీస్ అధికారులు, పరిపాలన మరియు రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గుమ్మడి నరసయ్య జీవిత కథతో సినిమా

**- ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్యగా స్టార్ హీరో శివ రాజ్ కుమార్**



**యాదాద్రి అక్టోబర్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలుగు సినిమా స్థాయి రోజు రోజుకు పెరిగిపోతుంది. ఎన్నో అదుతేమైన సినిమాలు తెలుగులో తెరకెక్కుతూ ప్రేక్షకులను మెప్పిస్తున్నాయి. ఇప్పుడు అలాంటి మరో అదుతేమైన సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఇప్పటికే ఎన్నో రకాల బయోపిక్స్ ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. నిజ జీవితం ఆధారంగా తెరకెక్కిన ఎన్నో సినిమాలు ప్రేక్షకులను మెప్పిస్తున్నాయి. ఇప్పుడు మరో బయోపిక్ పేక్షకుల ముందుకు రాబోతుంది. గుమ్మడి నరసయ్య జీవిత కథతో ఇప్పుడు సినిమా తెరకెక్కుతుంది. గుమ్మడి నరసయ్య తెలంగాణ రాష్ట్రంలో ప్రముఖ రాజకీయవేత్త, కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్ట్-లెనినిస్ట్) - న్యూ డెమోక్రసీ పార్టీకి సీనియర్ నేత. పార్టీకి ప్రాతినిధ్యం వహించి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందు శాసనసభ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఐదుసార్లు (1983--1994, 1999--2009) గెలుపొందిన ఏకైక నేత ఆయన. గుమ్మడి నరసయ్య నిరాడంబర జీవనశైలికి ప్రసిద్ధి. ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ బస్సులోనో లేదా ట్రైన్‌లోనో హైదరాబాద్ వెళ్లి పార్టీ ఆఫీసులో పండుకుని ఆటోలో అసెంబ్లీకి వెళ్లేవారు. ఐదుసార్లు గెలిచినా పబ్లిసిటీ చేసుకోలేదు, జీతం అంతా పార్టీకి ఇచ్చేవారు. కొద్ది పాటి పొలం తప్ప సొంత ఆస్తులు లేవు. ఇప్పటికీ ఎర్రబస్సులో ప్రయాణిస్తూ, కంటి పరీక్షల కోసం సాధారణ క్యూలో నిలబడి పరీక్షలు చేయించు కునేవారు. పేదలను ఆదుకో వడం, స్వార్థం లేని మనస్సు కలిగిన నాయకుడిగా ప్రజల్లో గొప్ప గౌరవం సొంతం చేసుకున్నారు. ఇప్పుడు ఆయన జీవిత కథ ఆధారంగా సినిమా తెరకెక్కుతుంది. కన్నడ స్టార్ హీరో శివ రాజ్ కుమార్ గుమ్మడి నరసయ్య పాత్రలో కనిపిస్తున్నారు. ఈ సినిమా దర్శకుడిగా పరమేశ్వర్ వ్యవహరిస్తున్నారు. తాజాగా విడుదలైన శివన్న లుక్, వీడియో గ్లింప్స్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటుంది. గుమ్మడి నరసయ్య పాత్రలో శివన్న ఒదిగిపోయారు. ఆయన లుక్ ఎంతో రియలిస్టిక్ గా ఉంది.

# కాలేజ్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను సందర్శించిన జిల్లా కలెక్టర్





**హన్మకొండ, అక్టోబర్24(పీసీడబ్ల్యూ న్యూస్):**హనుమకొండ పెద్దమ్మగడ్డ సమీపంలో ఉన్న ట్రైబల్ వెల్ఫేర్ కాలేజ్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ శుక్రవారం సందర్శించారు. కళాశాల విద్యార్థినులతో కలెక్టర్ మాట్లాడారు. ఎంపీసీ, బైపీసీ విద్యార్థినులకు అందిస్తున్న నీట్, జేఈఈ మెయిన్స్, అడ్వాన్స్ కోచింగ్ గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కళాశాలలోని కంప్యూటర్ ల్యాబ్ ను పరిశీలించారు. కిచెన్ షెడ్ ను పరిశీలించి విద్యార్థినులకు మెనూ ప్రకారం భోజన సౌకర్యాన్ని కల్పిస్తున్నారా అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. హనుమకొండ జిల్లా డిటిడిఓ ప్రేమ కళ, ఆర్సిఓ డీఎస్ వెంకన్న, ప్రిన్సిపల్ పద్మిని, అధ్యాపకులు పాల్గొన్నారు.

# ప్రీతమ్‌కు సన్మానం

**- టిపిసిసి ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ అర్షం అశోక్**



**హన్మకొండ, అక్టోబర్24(పీసీడబ్ల్యూ న్యూస్):**మేడ్చల్ జిల్లా చెంగిచర్ల ప్రాంతానికి చెందిన తెలంగాణ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ నగరిగరి ప్రీతం ఇటీవల నూతనంగా ఏఐసీసీ నేషనల్ ఎస్సీ విభాగం కో..ఆర్డినేటర్ గా నియమితులైన సందర్భంగా శుక్రవారం టిపిసిసి ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ అర్షం అశోక్ తన బృందంతో కలిసి చెంగిచర్ల లో ప్రీతమ్ నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అశోక్ మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుండి రాజకీయాల్లో అడుగుపెట్టి రాష్ట్ర పదవుల్లో స్థానం కల్పించుకొని జాతీయ స్థానంలో ఎస్సీ కో..ఆర్డినేటర్ గా ఎంపిక కావడం హర్షణీయ మన్నారు. భవిష్యత్ లో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి నిరుపేదలకు న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్సి సెల్ రాష్ట్ర కన్వీనర్ డబ్బేట రమేష్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కన్వీనర్ ఆరూరి సాంబయ్య, కాంగ్రెస్ నాయకులు అర్షం రాజేష్, మండల యూత్ నాయకులు అర్షం అక్షయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కుల వివక్ష చూపిన ఇంటి యజమానీ పై ఫిర్యాదు...

**కరీంనగర్ టౌన్ అక్టోబర్ 24(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లాలో ఇంటి యాజమానుల పోకడలు విపరీతంగా పెరిగిపోతున్నాయి, ఒక వైపు ఇంటి అద్దెకిరాయిలను విపరీతంగా పెంచుతున్నారు, మరోవైపు కుల వివక్ష చూపుతున్నారు, నగరంలోని కిసాన్ నగర్ డివిజన్ రోడ్ నెంబర్ 6 లోని ఒక ఇంటి యజమాని బహిరంగంగా TOLET పై ఎస్సీ, ఎస్టీలకు అద్దెకు ఇవ్వమని రాయడం జరిగింది, ఈ యొక్క చర్య షెడ్యూల్ కులాలు మరియు షెడ్యూల్ తెగల వారిని అవమానిస్తూ, వివక్షతను సూచిస్తుంది. ఈ చర్య పై అంబేద్కర్ యూత్ కరీంనగర్ స్పందిస్తూ స్థానిక పోలీస్ స్టేషన్లో మరియు ఎసిపి దృష్టికి తీసుకెళ్లి ఇంటి యజమాని పై ఫిర్యాదు ఇచ్చి ,FIR నమోదు చేయించడం జరిగింది.




# జిఎస్‌టి తగ్గింపుతో రైతులకు ఒక్కో ట్రాక్టర్ పై 40 వేల నుండి లక్ష రూపాయలు ఆదా...

**• బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి క్రిష్ణారెడ్డి**



**గంగాధర, చొప్పదండి,అక్టోబర్24(పీసీడబ్ల్యూ న్యూస్):** జీఎస్టీ తగ్గింపు రైతులకు వరంగా మారిందని ఒక్కో నూతన ట్రాక్టర్ కొనుగోలు పై ఏడు శాతం పన్నులు తగ్గడంతో ఒక్కో ట్రాక్టర్ పై నలభై వేల నుంచి లక్ష రూపాయల వరకు ధర తగ్గి రైతులకు మేలు కలుగుతుందని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి పేర్కొన్నారు. బీజేపీ నిర్వహిస్తున్న జీఎస్టీ సంబరాల మాసోత్సవం లో భాగంగా బిజెపి చొప్పదండి రూరల్ శాఖ అధ్యక్షులు మొగిలి మహేష్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు చొప్పదండి పట్టణంలోని ట్రాక్టర్ షోరూమ్ సందర్శించారు. ఈ సందర్భంగా నూతన ట్రాక్టర్ కొనుగోలు చేస్తున్న రాగంపేట గ్రామానికి చెందిన సింగసాని కనకయ్య ను శాలువాతో సత్కరించి మిఠాయి తినిపించి అతని అనుభవాన్ని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపిటిసి ఫోరం మాజీ అధ్యక్షులు, బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు జీఎస్టీ తగ్గింపుతో 19 వేల కోట్ల రూ.ల ఆదా కలుగుతుందని తెలంగాణ లో ఉన్న 84 లక్షల కుటుంబాలలో సగటున ఒక్కో కుటుంబానికి ఏటా 10 వేల నుండి 30 వేల రూపాయలు జీఎస్టీ తగ్గింపు తో ఆదా కలుగుతుందని కృష్ణారెడ్డి వివరించారు.కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ స్థానిక సంస్థల మండల కన్వీనర్ సింగిరెడ్డి భూమిరెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు మాజీ ఎంపిటిసి గొల్ల సునంద గట్టయ్య, గన్ను నరసింహారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ విలాసాగరం అంజయ్య, రాపల్లి శ్రీనివాస్, దామర మధుసూదన్ రెడ్డి, తాళ్లపల్లి రవి, గుండె వెంకటేష్, గొల్లపల్లి మునీందర్, మేకల రాములు, రాజేశం, సింగసాని నాగయ్య, కొమురయ్య, మల్లేశం, పోచమల్లు, సతీష్, ముత్యాల ప్రకాష్, కత్తెర్ల రాములు, కొమల్ల అంజయ్య,భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్వంతింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం...

**• హుస్సేనీపురాలో ఇందిరమ్మ ఇళ్ల భూమి పూజలో పాల్గొన్న సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**



**కరీంనగర్,అక్టోబర్24(పీసీడబ్ల్యూ న్యూస్):** పది సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజలు మోసపోయారని డబుల్ బెడ్రూం ఇళ్లు ఇస్తామని ఊదరగొట్టి ఒక్క ఇల్లు కూడా కట్టించలేదని ఆనాడైన ఈనాడైన ఇండ్లు నిర్మించి ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. హుస్సేనీ పురా లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ చేసి లబ్ధి దారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ భాద్యులు షబానా మహమ్మద్,సమద్ నవాబ్, హనీఫ్,మీరజ్,మసుమ్,ఖలీల్,బషీర్,జాఫర్,ముల్కలా కవిత, అస్తపురం తిరుమల, ఊరడి లత తదితరులు పాల్గొన్నారు.

# యువత రాజకీయాల్లోకి రావాలి

- **స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే వారికి తగిన గుర్తింపు**
- **నేటితరం యువతీ, యువకులు చైతన్యం కావాలి**
- **తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జిలుకర రవికుమార్ పిలుపు**




**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్) :** రాజకీయాలలో రాణించాలనుకునే యువతకు తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ తగిన ప్రాధాన్యతనిస్తుందని, ప్రజారాజ్యం పార్టీ లోకల్ అన్నారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజా ప్రతినిధులుగా ఎన్నికయ్యేందుకు యువతకు అవకాశం కల్పిస్తున్నట్లు దీనిని సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జిలుకర రవికుమార్ అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో విస్తృతమైన ప్రచారాన్ని నిర్వహిస్తూ ప్రజలను చైతన్యం చేసేందుకు కార్యాచరణ రూపొందించామని, త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీచేసే అవకాశం యువతీ యువకులకు కనిపిస్తున్నామని, సర్పంచులుగా, ఎంపీటీసీ, జడ్పిటిసి, సొసైటీ, మండల పరిషత్, జిల్లా పరిషత్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు తమ పార్టీ అవకాశం కల్పిస్తుంది అన్నారు. బి ఫామ్ తక్షణమే అందజేసి వాటికి తగిన గుర్తింపు ఇవ్వడం జరుగుతుందన్నారు.రాష్ట్రవ్యాప్తంగా పార్టీని మరింత బలోపేతం చేసే లక్ష్యంలో భాగంగా ఇప్పటికే అనేక జిల్లాలలో పర్యటనలు నిర్వహిస్తూ ప్రజలకు చేరువ అవుతున్నామని, ప్రజా ప్రతినిధులుగా ఎన్నిక అయ్యేందుకు తమ పార్టీ మంచి అవకాశాన్ని కల్పిస్తుందని, యువతీ యువకులు రాజకీయ చైతన్యం కలిపినప్పుడే ఈ సమాజం మరింత ముందుకు వెళుతుందని, ప్రజలకు సేవ చేయాలని దృక్పథం కలిగి ఉండాలని అటువంటి వారిని తమ పార్టీ సంపూర్ణంగా ఆహ్వానిస్తుందని తెలిపారు. స్థానిక పరిపాలనే లక్ష్యంగా ఆయా గ్రామాల పరిధిలో ఆ గ్రామ వ్యక్తికే అవకాశం కల్పించే విధంగా పనిచేస్తున్నామని అన్నారు. ఎమ్మెల్యే, ఎంపీ ఎలక్షన్లో తమ పార్టీ పోటీ చేయదని స్పష్టం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ స్టార్ క్యాంపినర్, ఐఐఎస్ రిటైర్డ్ అధికారి కోనప్పరెడ్డి హరిప్రసాద్, పార్టీ రాష్ట్ర నేతలు, ఖమ్మం జిల్లా అధికార ప్రతినిధి స్టీఫెన్, రాష్ట్ర నాయకులు మేకల సారయ్య, చెరుకూరి మురళీకృష్ణ, జున్ను ప్రభాకర్, జున్ను జాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి

**• ఉద్యమకారులను మరచిన కాంగ్రెస్ ప్రభుత్వం • హామీలను నెరవేర్చకుంటే స్థానిక ఎలక్షన్‌లో ప్రభుత్వానికి బుద్ధి చెప్పుతాం • ఇంటి స్థలం,పెన్షన్ ఇవ్వాలి • తెలంగాణ ఉద్యమకారుడు దారావత్ భాస్కర్ డిమాండ్**



**కురవి అక్టోబర్24(పి.సి.డబ్ల్యూ న్యూస్):** ఇచ్చిన హామీలను యదిమార్చిన కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక ఎలక్షన్ లో రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి ఉద్యమకారులు సిద్ధంగా ఉన్నారని మండిపడ్డారు.కురవి మండల కేంద్రంలోని నారాయణపురం గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు దారావత్ భాస్కర్ విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ... ఉద్యమకారులను కాంగ్రెస్ ప్రభుత్వం నమ్మించి మోసం చేసింది ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం,వాటితోపాటు పెన్షన్ 25000 రూపాయలు ఇస్తానని కాంగ్రెస్ ప్రభుత్వం మాయ మాటలతో గద్దలెక్కారని మండిపడ్డారు.ఉద్యమకారులను మరిచిన ఈ ప్రభుత్వానికి ఉద్యమకారులు స్థానిక ఎలక్షన్ లో డిపాజిట్లు రాకుండా పోతాయని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మాకు ఇచ్చిన హామీలను తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని లేకపోతే తెలంగాణ రాష్ట్రంలోని ఉద్యమకారులు ఒకటిగా సంకేతమై ప్రభుత్వంపై ఉద్యమం చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను పక్కనపెట్టి తెలంగాణ రాష్ట్రంలోనే కాంట్రాక్టుల వాటాల కోసం కొట్లాడుకుంటున్నారు. తెలంగాణ ప్రజలను ఉద్యమకారులను పట్టించుకోకుండా వారి పర్సంటేజ్ కోసం ఒకరి మీద ఒకరు నిందలు వేసుకుంటూ కాలయాపన చేస్తున్నారని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఉద్యమకారులు ఆత్మబలిదానాలు చేసి తెలంగాణ తెచ్చుకున్నామని అన్నారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ లో ఉద్యమకారులను ఈ ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాకు అన్యాయం చేస్తే ఈ ప్రభుత్వాన్ని పడగొట్టే సత్తా కూడా ఉందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఇప్పటికైనా డోర్నకల్ శాసనసభ్యులు డిప్యూటీ స్పీకర్ రామచంద్రనాయక్ ఉద్యమకారుల పట్ల శాసనసభలో ప్రస్తావన తేవాలని ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలియపరచాలన్నారు.

# జిల్లా కలెక్టర్‌తో సమావేశమైన వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య



**హన్మకొండ, అక్టోబర్24(పీసీడబ్ల్యూ న్యూస్):**వరంగల్ జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, కేంద్ర ప్రభుత్వ నిధుల వినియోగం, ప్రత్యేక ప్రాజెక్టల పురోగతిపై కలెక్టరేట్ లో శుక్రవారం జిల్లా కలెక్టర్ సత్య శారద తో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కేంద్రం నుంచి మంజూరైన పలు స్కీములు, ప్రజా ప్రయోజన పనులపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సమావేశంలో ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ, వరంగల్ జిల్లా అభివృద్ధి వేగం మరింత పెంచడానికి కేంద్ర నిధులను సమర్థవంతంగా వినియోగించాలన్నారు. పెండింగ్ లో ఉన్న ఫైళ్ళను వెంటనే క్లియర్ చేసి ప్రజా సమస్యలను తక్షణం పరిష్కరించాలన్నారు. జిల్లాలో రహదారులు, నీటి పారుదల, విద్య, ఆరోగ్య విభాగాల్లో ప్రాధాన్యత ఆధారంగా కేంద్ర ప్రభుత్వం నుండి అదనపు నిధులు కేటాయించేలా ప్రయత్నాలు చేస్తానని ఎంపీ డా. కడియం కావ్య తెలిపారు. వరంగల్ అభివృద్ధి విషయంలో వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో తన గళాన్ని వినిపిస్తానని ఎంపీ స్పష్టం చేశారు. జిల్లా ప్రజలు ఆశిస్తున్న అభివృద్ధి దిశగా కృషి చేస్తానని ఎంపీ పేర్కొంటూ, వరంగల్‌ను జాతీయ స్థాయిలో ముందుకు తీసుకెళ్లడమే తన లక్ష్యం అని తెలిపారు.

# ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలి

**• వరంగల్ ట్రాఫిక్ సిఐ కోడూరి సుజాత**





**హన్మకొండ, అక్టోబర్ 24(పీసీడబ్ల్యూ న్యూస్):** రోడ్డు ప్రమాదాల నివారణ కు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని ట్రాఫిక్ సిఐ కోడూరు సుజాత తెలిపారు. శుక్రవారం నగరం లోని పద్మావతి మహిళ కళాశాల విద్యార్థినిలకు ట్రాఫిక్ నియమాలపై సిఐ సుజాత అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ రోడ్డుపై ప్రయాణించేటప్పుడు ట్రాఫిక్ రూల్స్‌ను పాటించాలని అన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పక హెల్మెట్ ధరించాలి, ఫోర్ వీలర్ డ్రైవర్లు సీటు బెల్టు పెట్టుకోవాలని అన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేనివారు, మైనర్లు వాహనాలు నడపరాదని, ట్రాఫిక్ రూల్స్ అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా హెచ్చరించారు. అలాగే విద్యార్థినిలు ఈవ్ టీజింగ్, ర్యాగింగ్‌ను ఉపేక్షించకుండా పోలీసులకు రిపోర్ట్ చేయాలని ఇన్‌స్పెక్టర్ సుజాత సూచించారు. మహిళల రక్షణకు ఏర్పాటు చేసిన షీ టీమ్‌లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుమారు 150 మంది విద్యార్థినిలు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# యువతకు ఉద్యోగాలు, ప్రజలకు సౌకర్యాలు అడిగితే కుట్రలా? సబ్బని యువసేన...

**• హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ రాజు పిట్టల హెచ్చరిక!**



**హుజురాబాద్,అక్టోబర్24(పీసీడబ్ల్యూ న్యూస్):** ప్రముఖ జెన్‌పాక్ట్ కంపెనీ వైస్ ప్రెసిడెంట్ సబ్బని వెంకట్‌పై కొంతమంది కావాలనే కుట్రలు చేస్తున్నారని సబ్బని వెంకట్ యువసేన హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ రాజు పిట్టల ఆరోపించారు. ప్రజలకు కావలసిన సౌకర్యాలు, అభివృద్ధి గురించి ప్రశ్నిస్తే దౌర్జన్యాలకు, అక్రమాలకు పాల్పడతారా అని ఆయన ప్రశ్నించారు.సిర్సపల్లి గ్రామానికి చెందిన వెంకట్ ఉన్నత స్థానంలో ఉండి కూడా తన పుట్టిన ప్రాంతానికి సేవ చేయాలనే ఉద్దేశంతో సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని రాజు పిట్టల తెలిపారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ, అవసరమైన వారికి సహాయ సహకారాలు అందిస్తున్న ఆయనను వ్యక్తిగతంగా టార్గెట్ చేస్తున్నారని పేర్కొన్నారు. ఇందులో భాగంగా, సోషల్ మీడియాలో ఎక్కువ ఫాలోవర్స్ ఉన్న ఆయన గ్రూపులను గుర్తు తెలియని వ్యక్తులు రిపోర్ట్ కొట్టిస్తూ డిలీట్ చేయిస్తున్నట్లు రాజు పిట్టల వివరించారు.నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పిస్తూ, యువతకు ఆదర్శంగా నిలవడంతో పాటు, నియోజకవర్గంలో నూతన ఫ్యాక్టరీల స్థాపన కోసం అధికార పార్టీలను నిలదీస్తున్నందుకే ఈ కుట్రలు జరుగుతున్నాయా అని ఆయన ప్రశ్నించారు. అలాగే, నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్యం కోసం అన్ని ఆసుపత్రులలో గుండె వైద్య నిపుణులు ఉండాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు వెంకట్ వినతి పత్రం ఇచ్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.వెంకట్‌ను కుట్రలు, కుతంత్రాలతో ఏమీ చేయలేరని, ప్రజల అవసరాలను తీర్చడంపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని రాజు పిట్టల డిమాండ్ చేశారు. ఇలాంటి పిరికిపంద చర్యలకు పాల్పడితే సబ్బని వెంకట్ యువసైన్యం చూస్తూ ఊరుకోదని, ప్రతి చర్యకు దిగుతామని ఆయన హెచ్చరించారు. ప్రస్తుతం ఈ చర్యలకు పాల్పడుతున్న నాయకుడిని కనిపెట్టే పనిలో ఉన్నామని, వారి పేరు బహిర్గతమై దొరికితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మంచిని చేతకానితనంగా భావిస్తే రాజకీయంగా సమాధి చేస్తామని రాజు పిట్టల తీవ్ర హెచ్చరిక చేశారు.కీలక అంశాలు:కుట్రలు చేస్తున్నది ఎవరు?: సబ్బని వెంకట్ పై కొంతమంది కావాలనే కుట్రలు చేస్తున్నారని, ప్రజల అవసరాల కోసం ప్రశ్నిస్తున్నందుకే ఈ చర్యలకు పాల్పడుతున్నారని సబ్బని వెంకట్ యువసేన నియోజక వర్గ, హుజురాబాద్ టౌన్ ఇంచార్జ్ రాజు పిట్టల ఆరోపించారు. ఆరోపణలు: సబ్బని సోషల్ మీడియా అకౌంట్స్/గ్రూపులను గుర్తు తెలియని వ్యక్తులు రిపోర్ట్ కొట్టిస్తూ తొలగిస్తున్నట్లు తెలిపారు. కారణాలు: నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తున్నందుకూ, స్థానికంగా నూతన ఫ్యాక్టరీల కోసం అధికార పార్టీలను నిలదీస్తున్నందుకూ, ప్రజల కోసం వైద్య సౌకర్యాలను (గుండె వైద్య నిపుణులను) కోరుతున్నందుకూ కుట్రలు జరుగుతున్నాయని పేర్కొన్నారు.హెచ్చరిక: ఇలాంటి పిరికిపంద చర్యలు ఆపకుంటే చూస్తూ ఊరుకోబోమని, చట్టపరంగా చర్యలు తీసుకుంటామని, రాజకీయంగా సమాధి చేస్తామని రాజు పిట్టల హెచ్చరించారు.

# బిఆర్ఎస్ అధినేత మాజీ సీఎం కేసీఆర్‌ని కలిసిన చింతల



**యాదాద్రి అక్టోబర్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్) :** భారతీయ రాష్ట్ర సమితి అధినేత మాజీ తెలంగాణా ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆధ్వర్యంలో గజ్వేల్ నియోజకవర్గంలోని ఎర్రవల్లి గ్రామంలోని ఫామ్ హౌస్లో సన్నాక సమావేశంలో ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొని ఈ సందర్భంగా వారు జూబ్లీహిల్స్ లో జరిగే ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపు కొరకై పలు సలహాలు సూచనలు అభిప్రాయాలు తెలిపారు. జూబ్లీహిల్స్ లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి విజయం సాధిస్తుందని ధీమ వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని ఎమ్మెల్యేలు మాజీ మంత్రులు మాజీ ఎమ్మెల్యేలు టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి శతాబ్ది ఉత్సవ సందేశం

**• బహిరంగ సభకు భారీ జన సమీకరణ**

**• సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని**



**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్) :** భారత కమ్యూనిస్టు పార్టీ నూరేళ్ల చరిత్రను నేటి తరానికి తెలియజేయడంతో పాటు భవిష్యత్తు పోరాటాలకు కార్యోన్ముఖులను చేసేందుకు శతాబ్ది ఉత్సవ సందేశాన్ని ఇంటింటికి తెలియజేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు తెలిపారు. వందేళ్ల కాలంలో చేసిన త్యాగాలు, జరిపిన పోరాటాలను మననం చేసుకుంటూ ముందుకు సాగాలని ఆయన సూచించారు. రఘునాథపాలెం మండల సమితి సమావేశం శుక్రవారం స్థానిక గిరిప్రసాద్ భవన్లో మండల కార్యదర్శి శాఖమూరి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. సభలో కూనంనేని మాట్లాడుతూ.. భారతదేశ చరిత్రలో అధికారం లేకుండా వందేళ్లు ప్రజల పక్షాన నిలిచిన ఏకైక రాజకీయ పార్టీ సిపిఐ మాత్రమేనన్నారు. స్వాతంత్ర్య సమరంలోనూ ఆ తర్వాత అనేక పోరాటాలను నిర్వహించిందని కాంగ్రెస్ పార్టీ బ్రిటిష్ వారితో లాలుచిపడుతున్న సమయంలో సంపూర్ణ స్వాతంత్ర్యానికి పిలుపునిచ్చింది కమ్యూనిస్టులు మాత్రమేనన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో కనీస ఊసు కూడా లేని మతోన్మాద బిజెపి దేశం కోసం ప్రాణాలు అర్పించిన కమ్యూనిస్టులను తక్కువగా అంచనా వేయడం విడ్డూరంగా ఉందన్నారు. స్వాతంత్ర్యం అనంతరం ప్రజల హక్కుల కోసం, సంక్షేమం కోసం పోరాడిందని, దున్నే వానికే భూమి దక్కాలని పోరాడిన పార్టీ సిపిఐ మాత్రమేనని కూనంనేని తెలిపారు. బ్యాంకుల జాతీయకరణ, రాజభరణాల రద్దు లాంటి అనేక సంస్కరణల వెనక కమ్యూనిస్టు పార్టీ పోరాటాలు దాగి ఉన్నాయన్నారు. శతాబ్ది ఉత్సవాల ముగింపు సభకు పోరాట పురిటిగడ్డ ఖమ్మం వేదిక కానుండటం అభినందనీయమన్నారు. ప్రపంచ చరిత్రలోనే తెలంగాణ సాయుధ పోరాటానికి ఒక విశిష్ట స్థానం ఉందని అటువంటి సువర్ణక్షర లిఖిత పోరాటంలో ఖమ్మం జిల్లా కీలక భూమిక పోషించిందన్నారు. డిసెంబర్ 26న జరిగే శతాబ్ది ఉత్సవ ముగింపు సభకు లక్షలాది మంది హాజరయ్యేలా ప్రతి సిపిఐ కార్యకర్త కృషి చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మహ్మద్ మౌలానా, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎస్.కె జానిమియా, కొండపర్తి గోవిందరావు, మహ్మద్ సలాం, శింగు నర్సింహారావు, పోటు కళావతి, సిహెచ్ సీతామహాలక్ష్మి, తాటి వెంకటేశ్వరరావు, పగడాల మల్లేష్, మేకల శ్రీనివాసరావు, యానాలి సాంబశివరెడ్డి, ఏఐవైఎఫ్ నాయకులు నానబాల రామకృష్ణ, ఏఐఎస్ఎఫ్ నాయకులు ఇటికాల రామకృష్ణ, మడుపల్లి లక్ష్మణ్, జిల్లా సమితి సభ్యులు తాటి నిర్మల, శ్రవణ్, సైదా, అర్బన్ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తాటిపల్లి విజయ లక్ష్మీ రవీందర్ దంపతుల షష్టిపూర్తి మహోత్సవ వేడుకలు



**యాదాద్రి అక్టోబర్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్) :**యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణానికి చెందిన వాసవి క్లబ్ ఆఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా ఆర్ సి 104 ఎ ఆర్ సి 4 తాటిపల్లి రవీందర్ విజయలక్ష్మి దంపతుల షష్టిపూర్తి మహోత్సవ వేడుకలు ఆయన కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయనకు పలువురు శుభాకాంక్షలు తెలుపుతూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతో షాలతో ఉండాలని కోరుకున్నారు.కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులు,శ్రేయోభిలాషులు, పాల్గొన్నారు.

# కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన క్యామ మల్లేష్‌ని కలిసిన గొంగిడి దంపతులు



**యాదాద్రి అక్టోబర్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్) :**తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షులుగా ఎన్నికైన భువనగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ క్యామ మల్లేష్ ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి,వారి కూతురు వివాహానికి ఆహ్వానించి యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ప్రసాదాన్ని అందజేసిన ఆలేరు మాజీ శాసనసభ్యురాలు,మాజీ విప్ గొంగిడి సునీత , మాజీ డిసిసిబి చైర్మన్ టెస్కాబ్ మాజీ వైస్ చైర్మన్ మహేందర్ రెడ్డి దంపతులు.

# డీజీపీని కలిసిన ఖమ్మం బీజేపీ నేతలు

**• 4 అంశాలపై వినతిపత్రం**

**• ఫిర్యాదు అంశాలను పరిశీలిస్తానని డిజిపి హామీ**



**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఖమ్మం జిల్లాలో ప్రజల భద్రత, సామాజిక న్యాయం, జరుగుతున్న అక్రమాలపై భారతీయ జనతా పార్టీ (బీజేపీ) జిల్లా నాయకత్వం రాష్ట్ర పోలీసు ప్రధానాధికారి (డీజీపీ)ని నేరుగా సంప్రదించింది. శుక్రవారం హైదరాబాద్‌లో భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకులు, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల కో-ఇన్చార్జ్ జాతీయ నేత పొంగులేటి సుధాకర్ రెడ్డి, ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు లతో కూడిన జిల్లా బృందం డీజీపీని కలిసి, నాలుగు కీలక అంశాలను స్పష్టంగా ప్రస్తావిస్తూ వినతిపత్రాన్ని అందజేశారు. వినతిపత్రంలో ప్రధానంగా నాలుగు అంశాలను నేతలు ప్రస్తావించారు. అక్టోబర్ 18న సత్తుపల్లిలో జరిగిన బీసీ బంద్ సందర్భంగా కాంగ్రెస్ నేతలు కమల్ పాషా తదితరులు బీజేపీ సత్తుపల్లి మండల అధ్యక్షులు బానోతు విజయ్ లతోపాటు కార్యకర్తలపై దాడికి పాల్పడ్డారని నేతలు ఫిర్యాదు చేశారు. శాంతియుతంగా సాగుతున్న బంద్ కార్యక్రమానికి భంగం కలిగించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అంతేకాక, కమల్ పాషా ప్రజలను భయపెట్టి డబ్బులు వసూలు చేస్తున్నాడని, ప్రభుత్వ పథకాల పేరుతో ప్రజలను మోసం చేస్తున్నాడని వారు ఆరోపించారు. ఇలాంటి అక్రమ కార్యకలాపాలను అడ్డుకునేందుకు తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. పెనుబల్లి మండలం ఏరుగట్ల గ్రామంలో ఇందిరమ్మ హౌసింగ్ పథకం కింద లబ్ధిదారుల ఎంపికలో జరిగిన భారీ అవకతవకలపై నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. భూములు, బోర్లు ఉన్నవారికి ఇళ్లు కేటాయించడం, గుడిసెల్లో ఉన్న పేదలను నిర్లక్ష్యం చేయడం సామాజిక అన్యాయమని వారు డీజీపీ దృష్టికి తీసుకువచ్చారు. మూడవదిగా, ఖమ్మం-ఆంధ్ర సరిహద్దు ప్రాంతంలో గోవుల అక్రమ రవాణా నిరంతరం కొనసాగుతోందని, దీనిని అడ్డుకోవడానికి ప్రయత్నిస్తున్న గోరక్షకులు బెదిరింపులకు గురవుతున్నారని నేతలు తెలిపారు. గోవుల రక్షణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, అలాగే గోరక్షకులకు పోలీసు రక్షణ కల్పించాలని వారు డీజీపీకి విజ్ఞప్తి చేశారు. ఖమ్మం జిల్లాలో గంజాయి అక్రమ రవాణా కొనసాగుతుందని, ఈ విషయంపై గతంలో అనేకసార్లు ఫిర్యాదు చేసినప్పటికీ అక్రమ రవాణా అలాగే సాగుతుందని నేతలు వివరించారు. ప్రధానంగా ఖమ్మం పట్టణంలో కళాశాలలు, పాఠశాలలను అడ్డాగా చేసుకుని గంజాయి వ్యాపారం గుట్టు చప్పుడు కాకుండా తిరుగుతుందని బీజేపీ తరఫున ఫిర్యాదు చేశారు. డీజీపీ వినతిపత్రాన్ని స్వీకరించి, ప్రస్తావించిన అంశాలను పరిశీలిస్తానని హామీ ఇచ్చినారు. జిల్లాలో చట్టవ్యవస్థను కాపాడి, న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటారని నేతలు ఆశాభావం వ్యక్తం చేశారు. డీజీపీని కలిసిన వారిలో నాయకులు దేవకి వాసుదేవరావు, ఈ వి రమేష్, నంబూరి రామలింగేశ్వరరావు, నాయుడు రాఘవరావు లు ఉన్నారు.

# స్వార్ధ పూరిత విధానాలతో ప్రకృతిని నాశనం చేస్తున్న మనుషులు

**యాదాద్రి అక్టోబర్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్) :**యాదాద్రి ఆలేరు మండలం మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పత్తిపాటి మంజుల మాట్లాడుతూ అత్యద్భుత సుందర సుమనోహరదృశ్య కావ్యానికి నిదర్శనం ప్రకృతి కాని మన స్వార్ధ పూరిత విధానాలతో ప్రకృ తిని నాశనం చేస్తున్నాం. అడవులన్నీ హరించకపోయి వెంచర్లయి అయిపొయి నాయి అని అన్నారు.అడవులు విస్తీర్ణం నానాటికీ తగ్గిపోతుండటంతో జంతువులకు ఆహారం దొరక్క జనా వాసాల్లోకి వస్తున్నాయి. పంటలు అన్ని నష్టం చేస్తున్నాయి అని అన్నారు. ప్రకృతిని పరిరక్షిస్తేనే మానవ ప్రగతి.కావున ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా రద్దుచేస్తూ పుడమి తల్లి పచ్చదనాన్ని కాపా డుతూ చక్కని ఆకృతుకై శ్రమిద్దాం అని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరు బరువనుకోక బాధ్యతగ మొక్కలు నాటుదాం అని అన్నారు.



# యువతతోనే కమ్యూనిస్టు పార్టీకి పూర్వ వైభవం

**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు**

**సిపిఐలో చేరిన డివైఎస్ఐ జిల్లా అధ్యక్షులు రమేష్**

**సిపిఎంకు పలువురు రాజీనామా**



**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్) :** యువకులతోనే కమ్యూనిస్టు పార్టీకి పూర్వ వైభవం వస్తుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు తెలిపారు. మారిన పరిస్థితుల్లో యువత రాజకీయాల వైపు దృష్టిసారించాలని ఆయన కోరారు. డివైఎఫ్ జిల్లా అధ్యక్షులు, సిపిఎం నాయకులు చింతల రమేష్ శుక్రవారం సిపిఎంకు, డివైఎఫ్ అధ్యక్ష పదవికి రాజీనామా చేసి కూనంనేని సాంబశివరావు, జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి దండి సురేష్, కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మహ్మద్ మౌలానా సమక్షంలో సిపిఐలో చేరారు. కూనంనేని పార్టీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రమేష్ తో పాటు రఘునాథపాలెం మండలం చిమ్మపుడి గ్రామానికి చెందిన సిపిఎం శాఖ కార్యదర్శి జైపాల్, సభ్యులు జ్యోతిబాస్, చంద్రమ్మ, మల్లెంపాటి రమేష్ సహా పలువురు సిపిఐలో చేరారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ... దేశంలో కమ్యూనిస్టుల అవసరం పెరుగుతుందని అందుకు అనుగుణంగా కమ్యూనిస్టు పార్టీ విస్తరించాలన్నారు. ఆర్థిక అంతరాలు, పెరుగుతున్న మతోన్మాదం, హక్కుల హననం జరుగుతున్న నేపథ్యంలో ప్రజలు కమ్యూనిస్టులను కోరుకుంటున్నారన్నారు. యువతతోనే సమాజ మార్పు సాధ్యమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎస్.కె జానిమియా, కొండపర్తి గోవిందరావు, మహ్మద్ సలాం, జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల శ్రీనివాసరావు, పగడాల మల్లేష్, యానాలి సాంబశివరెడ్డి, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నానబాల రామకృష్ణ, మండల కార్యదర్శి శాఖమూరి శ్రీనివాసరావు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్, ఏఐవైఎఫ్ నాయకులు ఎం. శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

# తీగల వంతెన నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణం సకాలంలో నాణ్యతతో పూర్తి చేయాలి**

**రిటైనింగ్ వాల్ భూ నిర్వాసితులకు అందించే ప్రత్యామ్నాయ భూముల లేఔట్ అభివృద్ధిపై అవగాహన కల్పించాలి**

**మున్నేరు కేబుల్ బ్రిడ్జ్, రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులను పరిశీలించి, భూ నిర్వాసితులకు కేటాయించే వెంచర్ అభివృద్ధి పనులపై సమీక్షించిన జిల్లా కలెక్టర్**









**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఖమ్మం మున్నేరు నదిపై చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని, ప్రాజెక్టులకు అవసరమైన భూ సేకరణ పూర్తి చేయడం పట్ల అధికారులు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శుక్రవారం నగరంలో జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం, కాల్వొడ్డు తీగల వంతెన పనులు, మున్నేరు భూనిర్వాసితుల కోసం ఏర్పాటు చేస్తున్న లేఔట్ వెంచర్ పురోగతి పనులను క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అనంతరం రిటైనింగ్ వాల్ భూనిర్వాసితులకు ఇచ్చే ప్రత్యామ్నాయ భూమి లేఔట్ అభివృద్ధి పనులపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ... నిపుణుల కమిటీ చేసిన డిజైన్ల ప్రకారం మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం పక్కాగా జరగాలని, సకాలంలో పూర్తయ్యేలా చూడాలని అన్నారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టు క్రింద సేకరించిన భూములను అభివృద్ధి చేసి మున్నేరు నది రిటైనింగ్ వాల్ భూ నిర్వాసితులకు అందించేలా రైతులతో చర్చలు జరపాలని తెలిపారు. రిటైనింగ్ వాల్ నిర్మాణం పూర్తి స్థాయిలో నిర్మించాలని, రెండు వైపుల నుంచి ప్రణాళికాబద్ధంగా పని జరగాలని అన్నారు. రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ ప్రాధాన్యతతో పూర్తి చేయాలని, ఏజెన్సీ అదనపు బృందాలు ఏర్పాటు చేసి పనులు చేయాలని అన్నారు. మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ నిమిత్తం రైతులకు, నిర్వాసితులకు అందించే 125 ఎకరాల ప్రత్యామ్నాయ భూముల లేఔట్ వెంచర్ అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని, వెంచర్ కు 100 మీటర్ల ప్రధాన రహదారి, 40 మీటర్ల చొప్పున అంతర్గత రహదారి, నగరంకు సులుభతరం చేసే విధంగా అదనంగా ఓవర్ బ్రిడ్జి నిర్మాణం, ప్రత్యేకంగా కల్పించే వసతులతో ఒక ప్రత్యేక వెంచర్ తో భూమి విలువ పెరిగి చుట్టు ప్రక్కల విస్తృతంగా అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. ప్రజలకు అందించే భూములలో లేఔట్ అభివృద్ధి అంతర్గత రోడ్లు, కనెక్టివిటీ అంశాలు ప్రజలకు పూర్తి స్థాయిలో వివరించాలని అన్నారు. ఖమ్మం నగరంలో మున్నేరుపై నిర్మించే కేబుల్ బ్రిడ్జి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, నిర్ణీత గడుపు లోపు ప్రజలకు అందుబాటులోకి తీసుకొని వచ్చే విధంగా నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయాలని అన్నారు. తీగల వంతెన నిర్మాణం వల్ల ఎవరు కూడా నష్ట పోకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఆర్ అండ్ బీ ఎస్ఇ యాకుబ్, ఇఇ పవార్, ఆర్డీఓ నరసింహారావు, ఇరిగేషన్ డిఇ రమేష్ రెడ్డి, ఖమ్మం అర్బన్, రూరల్ మండల తహసీల్దార్లు సైదులు, రాంప్రసాద్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేసి ప్రాణదాతలు కండి

**• అడిషనల్ డీసీపీ లా అండ్ అర్డర్**









**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్) :** రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని అడిషనల్ డీసీపీ లా అండ్ అర్డర్ ప్రసాదరావు అన్నారు. పోలీస్ అమరవీరుల వారోత్సవాల (ఫ్లాగ్ డే)ను పురస్కరించుకొని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు సీటి ఆర్మడ్ పోలీస్ హెడ్ క్వార్టర్స్ లోని రక్తదాన శిభిరాన్ని నిర్వహించారు. అడిషనల్ డీసీపీ లా అండ్ అర్డర్ ప్రసాదరావు, అడిషనల్ డీసీపీ అడ్మిన్ బొజ్జా రామానుజం, అడిషనల్ డీసీపీ (ఏఆర్) కుమారస్వామి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ లా అండ్ అర్డర్ ప్రసాదరావు మాట్లాడుతూ.. ప్రజల కోసం ప్రాణాలిచ్చి విధినిర్వహణలో ఆదర్శంగా నిలిచిన పోలీసు అమరవీరులను స్మరించుకుంటూ.. అక్టోబర్ 21 నుండి అక్టోబర్ 31 వరకు పోలీస్ ఫ్లాగ్ డే నిర్వహిస్తున్నామని అన్నారు. అందులో భాగంగా అన్నిటికంటే గొప్పదానమైన రక్తదానం ద్వారా ప్రాణాలు కాపాడాలని ఉద్దేశంతో తలసేమియా చిన్నారి బాధితులకు సంకల్ప స్వచ్ఛంద సంస్థ ద్వారా రక్తాన్ని అందించాలని శిభిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రధానంగా సకాలంలో రక్తం అందించలేక ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారని గుర్తుచేశారు. భారీ ఎత్తున యువత, పోలీసు బలగాలు, ఆటో డ్రైవర్లు, సామాన్య ప్రజలందరిని తరలివచ్చి 150 మంది రక్తదానం చేయడం అభినందనీయమన్నారు. రక్తదానం చేసిన యువతకు ప్రశంసాపత్రాలు అందించి అభినందించారు. 32 సార్లు రక్తదానం చేసిన ఎస్సై వేముల సుధాకర్ రెడ్డిని అధికారులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీలు రమణమూర్తి, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు, సిఐలు బాలకృష్ణ, భానుప్రకాశ్, మోహన్ బాబు, సత్యనారాయణ, ఉస్మాన్ షరీఫ్, రాజిరెడ్డి, ఆర్ ఐలు కామరాజు, శ్రీశైలం, సురేష్, సాంబశివరావు, డాక్టర్ వేణుమాధవ్ సంకల్పం తాలసేమియా స్వచ్ఛంద సంస్థ, ఆటో యునియన్ పాల్గొన్నారు.

# కర్నూలు బస్సు అగ్ని ప్రమాదం ఘటన మృతులకు ప్రగాఢ సానుభూతి

**• షాద్ నగర్ ఎస్సి బేడ బుడగ జంగం సంఘం అధ్యక్షులు తూర్పాటి వెంకటేష్**

**షాద్ నగర్, అక్టోబర్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్) :** హైదరాబాదు నుంచి బెంగళూరుకు ప్రయాణిస్తున్న ఒక ప్రైవేట్ ట్రావెల్ బస్సు కర్నూలు సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో భాగంగా మంటలకు ఆహుతి కావడం దేశ ప్రజలందరినీ కలచివేసింది. వేకువజామున సుమారు ఉదయం 3 గంటల 30 నిమిషాలకు జాతీయ రహదారిపై జరిగిన ఈ దుర్ఘటనలో బస్సులోని 45 మంది ప్రయా ణికులలో దాదాపు 25 మందికి పైగా సజీవదహనం కావడంపై షాద్ నగర్ ఎస్సి బేడ బుడగ జంగం సంఘం అధ్యక్షులు తూర్పాటి వెంకటేష్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

**నిద్రలోనే నిష్క్రమణ: హృదయ విదారక దృశ్యం**

ప్రమాదం జరిగిన సమయం తెల్లవారు జామున 3:30 గంటలు కావడంతో, ప్రయాణికులందరూ గాఢ నిద్రలో ఉన్నారు. నిద్రలోనే మృత్యువు ఒడికి చేరడం అనేది అత్యంత విషాదకరమైన పరిస్థితి అని తూర్పాటి వెంకటేష్ కన్నీటిపర్యంతమయ్యారు. మరణించినవారిలో చిన్న పిల్లలు కూడా ఉండటం ఈ దుర్ఘటన యొక్క తీవ్రతను, విషాదాన్ని మరింత పెంచింది. ఈ ఘోరంపై బస్సు యజమాన్యం పూర్తి బాధ్యత వహించాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు.

**సాంకేతిక లోపాలు, నిర్లక్ష్యంపై విమర్శలు**

అధునాతన భద్రతా పరికరాలు, సాంకేతికతలు అందుబాటులో ఉన్న ప్రస్తుత కాలంలో కూడా ఇలాంటి ప్రాణాంతక ఘటనలు జరగడం పట్ల తూర్పాటి వెంకటేష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ట్రావెల్ బస్సులలో అత్యవసర సమయాల్లో మంటలను ఆర్పేందుకు ఉపయోగపడే కూలింగ్ గ్యాస్ సిలిండర్లను (లేదా అగ్నిమాపక పరికరాలు) అమర్చకపోవడం వల్లే ఇంతటి భారీ ప్రాణనష్టం సంభవించిందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రమాదం జరిగిన వెంటనే గ్యాస్ విడుదలయ్యే ఏర్పాట్లు ఉంటే, మంటలు వ్యాపించకుండా నివారించే అవకాశం ఉండేదని, కానీ బస్సు యాజమాన్యం ఆ భద్రతా చర్యలను విస్మరించడం వల్లనే ఈ ఘోరం జరిగిందని ఆయన ఆరోపించారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే ఇలాంటి చర్యలు సరైనవి కాదని ఆయన ఈ సందర్భంగా ఉద్ఘాటించారు. ఈ ఘోర ప్రమాదానికి బాధ్యులైన బస్సు యజమాన్యంపై, మరియు రవాణా శాఖ అధికారుల నిర్లక్ష్యంపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని షాద్ నగర్ ఎస్సి బేడ బుడగ జంగం సంఘం అధ్యక్షులు తూర్పాటి వెంకటేష్ డిమాండ్ చేశారు. ప్రాణాలు కోల్పోయిన బాధిత కుటుంబాలను



ఆదుకునేందుకు, ఒక్కొక్క కుటుంబానికి రూ. 25 లక్షల చొప్పున నష్టపరిహారం (ఎక్స్‌గ్రేషియా) చెల్లించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. అలాగే, ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్య సేవలను అందించడంతో పాటు, వారికి తగిన ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.?ఈ దుర్ఘటన షాద్ నగర్ ఎస్సి బేడ బుడగ జంగం సంఘం తరపున ప్రగాఢ సంతాపం వ్యక్తం చేస్తూ, మృతుల ఆత్మకు శాంతి కలగాలని వేంకటేష్ ఆకాంక్షించారు. ఇకపై ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు రవాణా శాఖ నిబంధనలను కఠినతరం చేయాలని ఆయన సూచించారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మార్కెట్ చైర్మన్ హరీష్ రెడ్డి

**- మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బక్కి అశోక్**



**నెక్కొండ 24 (పిసిడబ్ల్యూ న్యూస్) :** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని మహబూబ్ నాయక్ తండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు బాదావత్ రవి అనారోగ్యంతో మృతి చెందగా మృతదేహంపై పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి,కుటుంబ సభ్యులను పరామర్శించిన నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల శ్రీనివాస్, మార్కెట్ డైరెక్టర్ దూదిమెట్ల కొమరయ్య, మాజీ ఎంపీటీసీ బాధావత్ రవి, గ్రామ శాఖ అధ్యక్షులు సోమ్లా నాయక్,రెడ్లవాడ మాజీ సర్పంచ్ హేమ్లు నాయక్ పాల్గొన్నారు.


## కర్నూల్ బస్సు అగ్ని ప్రమాదం ఘటన మృతులకు సంతాపం

**- షాద్ నగర్ డాక్యుమెంట్ రైటర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జి. అభినవ్**



**షాద్ నగర్,అక్టోబర్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్) :** హైదరాబాద్ నుంచి బెంగళూరుకు వెళ్తోన్న ప్రవేట్ ట్రావెల్స్ బస్సు కర్నూలు జిల్లా వద్ద ప్రమాదానికి గురైన ఘటనలో 25 మందికిపైగా ప్రయాణికులు మరణించడం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. ఆయన మాట్లాడుతూ బస్సు ప్రమాదంలో మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్న.. వారి కుటుంబాలకు సానుభూతి తెలియజేస్తున్న అని అదేవిధంగా మృతుల కుటుంబ సభ్యులకు ప్రభుత్వం తక్షణ ఆర్థిక సాయం అందించాలని వారికి ప్రభుత్వం తరపున సహాయ సహకారాలు అందించాలని ఇలాంటి సంఘటనను ఎప్పుడు పునరావృత్తం కాకుండా ప్రభుత్వం ప్రవేట్ ట్రావెల్స్ చర్యలు తీసుకోవాలని. రవాణా శాఖ అధికారులు ఫైవేట్ ట్రావెల్స్ బస్సులను తనిఖీలు చేసి ఇలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని షాద్ నగర్ డాక్యుమెంట్ రైటర్స్ అసోసియేషన్ తరఫున డిమాండ్ చేస్తున్నామని ఆయన ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

## వివాహ వేడుకకు హాజరైన మాజీ ఎమ్మెల్యే



**రామన్నపేట అక్టోబర్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్) :** రామన్నపేట మండలం ఉత్తటూరు గ్రామానికి చెందిన మండల టిఆర్ఎస్ పార్టీ రైతు విభాగం మండల అధ్యక్షుడు జంగిలి నరసింహ కుమారుడి వివాహము శివం గార్డెన్ లో జరగగా మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై నూతన దంపతులను ఆశీర్వదించడం జరిగింది ఈ కార్యక్రమంలో గొర్రెల కాపరుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం గ్రామ శాఖ అధ్యక్షుడు జెట్టి సైదులు నాయకులు నల్ల సైదులు లింగయ్య స్వామి రాజు శేఖర్ తదితరులు పాల్గొనడం జరిగింది

## బస్సు దుర్గటన చాలా బాధాకరం

**• మృతులకు ప్రగాడ సంతాపం**

**• కంసాన్ పల్లి మాజీ ఎంపీటీసీ నరేందర్ రెడ్డి**



**షాద్ నగర్, అక్టోబర్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్) :** హైదరాబాద్ నుండి బెంగళూరు వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ కు చెందిన బస్ కర్నూల్ జిల్లా చిన్నటేకూరు వద్ద బైక్ ను ఢీకొని మంటలు చెలరేగడంతో బస్ దగ్ధమై, ఘోర అగ్నిప్రమాదం చోటుచేసుకున్న ఘటన తీవ్రంగా కలచివేసింది. ఈ ఘటనలో 20 మందికి పైగా ప్రాణాలు కోల్పోవడం దురదృష్టకరం. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలియజేస్తూ, క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను. ఈ ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించేలా చర్యలు తీసుకోవాలని అలాగే భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా అన్ని రకాలుగా భద్రతా ప్రమాణాలు ఉండేలా చర్యలు చేపట్టాలని రవాణా శాఖ వారికి విజ్ఞప్తి చేస్తున్నాను.



# సెమీస్ చేరుకున్న టీమిండియా..

సొంతగడ్డపై భారత మహిళల జట్టు ఎట్టకేలకు సెమీస్‌కు చేరుకుంది. వరుసగా మూడు మ్యాచ్‌లు ఓడిపోయినప్పటికీ న్యూజిలాండ్‌పై అక్టోబర్ 23న కీలక విజయాన్ని అందుకొని సెమీస్ బెర్త్ కన్ఫర్మ్ చేసుకుంది. ఇండియాతో పాటు ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, సౌతాఫ్రికా జట్లు సెమీస్‌కు అర్హత సాధించాయి. టోర్నీలో మిగిలిన మ్యాచ్‌లు నామమాత్రం కానున్నాయి. భారత్ విషయానికి వస్తే చివరి మ్యాచ్ ఆదివారం, అక్టోబర్ 26 బంగ్లాదేశ్‌తో తలపడాల్సి ఉంటుంది. ఈ టోర్నీలో మొదటి రెండు మ్యాచ్‌ల్లో విజయాన్ని సాధించిన ఇండియా.. ఆ తరువాత గాడితప్పింది. వరుసగా మూడు మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. అయినప్పటికి కివీస్‌పై విజయంతో సెమీస్‌కు చేరుకుంది. ఇక ఇప్పుడు అందరి దృష్టి సెమీస్‌లో భారత ప్రత్యర్థి ఎవరు అన్నదానిపైనే పడింది. ప్రస్తుతం ఆస్ట్రేలియా 11 పాయింట్లతో పట్టికలో అగ్రస్థానంలో ఉంది. 10 పాయింట్లతో దక్షిణాఫ్రికా రెండో స్థానంలో ఉండగా, 9 పాయింట్లతో ఇంగ్లాండ్ మూడో స్థానంలో నిలిచింది. ఇక భారత్ 6 పాయింట్లతో నాలుగో స్థానానికి చేరుకుంది. అన్ని జట్లు కూడా లీగ్ స్టేజీలో తమ చివరి మ్యాచ్‌లను ఆడాల్సి ఉంది. ఈ క్రమంలో పాయింట్ల పట్టికలో టాప్-4 స్థానాల్లో మార్పులు చోటు చేసుకోవచ్చు. అయితే.. భారత్ తమ చివరి మ్యాచ్‌లో విజయం సాధించినా కూడా 8 పాయింట్లే ఉంటాయి. ఇప్పుడున్న పాయింట్ల ప్రకారం చూసినా కూడా ఆస్ట్రేలియా, దక్షిణాప్రికా, ఇంగ్లాండ్ జట్లను దాటలేదు. కాబట్టి నాలుగో స్థానంలోనే భారత్ సెమీస్‌లో అడుగుపెట్టనుంది. ప్రపంచకప్ నిబంధనల ప్రకారం సెమీస్‌లో పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలిచిన జట్టు నాలుగో స్థానంలో నిలిచిన జట్టుతో తలపడాల్సి ఉంది. ప్రస్తుతం ఆసీస్ అగ్రస్థానంలో ఉంది. తమ చివరి మ్యాచ్‌లో ఆసీస్ జట్టు దక్షిణాఫ్రికాతో ఆడనుంది. ఈ మ్యాచ్‌లో ఆసీస్ గెలిస్తే.. అగ్రస్థానంతోనే సెమీస్‌లో అడుగుపెడుతుంది. ఒకవేళ దక్షిణాఫ్రికా గెలిస్తే.. అప్పుడు సఫారీలు 12 పాయింట్లతో అగ్రస్థానంతో సెమీస్‌కు చేరుకుంటుంది. అంటే ఈ లెక్కన.. ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా మ్యాచ్‌లో గెలిచిన జట్టుతో భారత్ సెమీస్‌లో తలపడనుంది. అక్టోబర్ 30న భారత్ సెమీస్ మ్యాచ్ ఆడనుంది.

# అందరి దృష్టి కోహ్లీ పైనే..



భారత్, ఆస్ట్రేలియా మధ్య వన్డే సిరీస్ ఉత్కంఠభరితంగా సాగుతోంది. ఈ సిరీస్‌లో చివరి వన్డే మ్యాచ్ కోసం టీమిండియా సిడ్నీ చేరుకుంది. ఈ మ్యాచ్‌లో అందరి దృష్టి మరోసారి టీమిండియా స్టార్ బ్యాట్స్‌మెన్ విరాట్ కోహ్లీ పైనే ఉంది. ఎందుకంటే, గత రెండు వన్డేల్లో కోహ్లీ పరుగుల ఖాతా తెరవకుండానే డకౌట్ అయ్యాడు. ఒకవేళ సిడ్నీలో జరిగే మూడవ వన్డేలో కూడా విరాట్ సున్నా పరుగులకే ఔటైతే, అనవసర రికార్డును తన పేరు మీద లిఖించుకునే ప్రమాదం ఉంది. భారత్-ఆస్ట్రేలియా సిరీస్‌లో విరాట్ కోహ్లీ ఇప్పటి వరకు ఖాతా తెరవలేకపోయాడు. పెర్త్, ఆడిలైడ్ వన్డేలలో అతను సున్నా పరుగులకే ఔటయ్యాడు. ఒకవేళ విరాట్ కోహ్లీ సిడ్నీలో కూడా సున్నా పరుగులకే ఔటైతే, వన్డే క్రికెట్ చరిత్రలో వరుసగా మూడు సార్లు సున్నా పరుగులకే ఔటైన ఆరో భారత బ్యాట్స్‌మెన్‌గా నిలవనున్నాడు. ఈ జాబితాలో ఇప్పటికే సచిన్ టెండూల్కర్, సూర్యకుమార్ యాదవ్, అనిల్ కుంబ్లే, జహీర్ ఖాన్, ఇషాంత్ శర్మ వంటి దిగ్గజాలు ఉన్నారు. వన్డే క్రికెట్ చరిత్రలో ఏ భారత ఆటగాడు కూడా ఒకే సిరీస్‌లో వరుసగా మూడు సార్లు డకౌట్లు అయిన దాఖలాలు లేవు. ఒకవేళ సిడ్నీలో విరాట్ కోహ్లీ సున్నా పరుగులకే ఔటైతే, ఒకే వన్డే సిరీస్‌లో వరుసగా మూడు డకౌట్లు సాధించిన తొలి భారత ఆటగాడిగా చెత్త రికార్డును తన పేరిట లిఖించుకుంటాడు. విరాట్ కోహ్లీ సిడ్నీ క్రికెట్ గ్రౌండ్‌లో మునుపటి ప్రదర్శన కూడా అంతగా బాగోలేదు. ఇది కోహ్లీ అభిమానులకు కాస్త ఆందోళన కలిగిస్తోంది. కోహ్లీ సిడ్నీలో ఆడిన 7 వన్డే మ్యాచ్‌లలో కేవలం 146 పరుగులు మాత్రమే చేశాడు. అతని సగటు 25 కంటే తక్కువగా ఉంది. ఈ పేలవమైన గణాంకాలు మూడో వన్డేపై ఒత్తిడిని పెంచుతున్నాయి. గత రెండు మ్యాచ్‌లలో కోహ్లీ రెండు వేర్వేరు బంతులకు ఔటయ్యాడు. బయటకు వెళ్తున్న బంతికి, అలాగే లోపలికి వస్తున్న బంతిని కూడా అర్థం చేసుకోలేక వికెట్ కోల్పోయాడు. వన్డే క్రికెట్‌లో వరుసగా మూడు మ్యాచ్‌ల్లో సున్నా పరుగులకు ఔటైన ఆటగాళ్ల జాబితాలో పలువురు దిగ్గజాల పేర్లు ఉన్నాయి. సచిన్ టెండూల్కర్ (భారత్), రికీ పాంటింగ్ (ఆస్ట్రేలియా), టామ్ లాథమ్ (న్యూజిలాండ్), లాన్స్ క్లూజ్నర్ (దక్షిణాఫ్రికా), సూర్యకుమార్ యాదవ్ (భారత్), షోయబ్ మాలిక్ (పాకిస్థాన్) వంటి గొప్ప ఆటగాళ్లు కూడా ఈ డకౌట్ హ్యాట్రిక్‌ను నమోదు చేశారు.

# భారీ రికార్డుకు చేరువలో రోహిత్

భారత్, ఆస్ట్రేలియా మధ్య జరుగుతున్న వన్డే సిరీస్‌లో తొలి రెండు మ్యాచ్‌లలో ఓటమి పాలైన టీమిండియా సిరీస్‌ను కోల్పోయింది. సిడ్నీలో జరిగే చివరి వన్డే మ్యాచ్‌లో ఓటమి నుంచి తప్పించుకొని, కనీసం పరువు నిలబెట్టుకోవాలని భారత్ చూస్తోంది. ఈ కీలక మ్యాచ్‌లో అందరి దృష్టి టీమిండియా మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ పైనే ఉంది. అడిలైడ్ వన్డేలో 73 పరుగులు చేసి ఫామ్‌లోకి వచ్చిన రోహిత్, సిడ్నీ క్రికెట్ గ్రౌండ్‌లో అద్భుతమైన రికార్డు కలిగి ఉన్నాడు. ఈ మ్యాచ్‌లో రోహిత్ ఒక భారీ రికార్డును కూడా తన పేరిట లిఖించుకునే అవకాశం ఉంది. రోహిత్ శర్మ గత మ్యాచ్‌లో 73 పరుగుల ఇన్నింగ్స్‌తో ఫామ్‌లోకి రావడంతో, సిడ్నీలో అతడి నుంచి అభిమానులు పెద్ద ఇన్నింగ్స్ ఆశిస్తున్నారు. సిడ్నీ మైదానంలో రోహిత్ శర్మ ఇప్పటికే 9 సిక్స్‌లు కొట్టాడు. శ్రీలంక దిగ్గజం సనత్ జయసూర్య కూడా వన్డేల్లో ఈ మైదానంలో 9 సిక్స్‌లు సాధించాడు. రోహిత్ శర్మ ఈ చివరి వన్డేలో కేవలం ఒక సిక్స్ కొడితే, సిడ్నీ క్రికెట్ గ్రౌండ్‌లో వన్డేలలో అత్యధిక సిక్స్‌లు కొట్టిన ఆసియా క్రికెటర్‌గా అరుదైన రికార్డును తన పేరిట లిఖించుకుంటాడు. సిడ్నీ క్రికెట్ గ్రౌండ్‌లో రోహిత్ శర్మ వన్డేల్లో అద్భుతమైన ప్రదర్శన కనబరిచాడు. అందుకే ఈ మైదానం రోహిత్‌కు బాగా కలిసొచ్చిందని చెప్పవచ్చు. రోహిత్ ఈ మైదానంలో ఆడిన 5 వన్డే మ్యాచ్‌లలో ఏకంగా 333 పరుగులు సాధించాడు. అతని బ్యాటింగ్ సగటు 66.60 గా ఉంది. ఇందులో ఒక సెంచరీ, రెండు హాఫ్ సెంచరీలు కూడా ఉన్నాయి. సిడ్నీలో భారత్ తరపున అత్యధిక పరుగులు చేసిన బ్యాట్స్‌మెన్ రోహిత్ శర్మనే. ఈ జాబితాలో రోహిత్ తర్వాత సచిన్ టెండూల్కర్ 52కు పైగా సగటుతో 315 పరుగులు చేశాడు. రోహిత్ శర్మ సిడ్నీలో అద్భుతంగా రాణిస్తే, విరాట్ కోహ్లీ రికార్డు మాత్రం ఇక్కడ పేలవంగా ఉంది. విరాట్ కోహ్లీ ఈ మైదానంలో ఆడిన 7 మ్యాచ్‌లలో కేవలం 24.33 సగటుతో 146 పరుగులు మాత్రమే చేశాడు.

## స్మృతి మంధానా సెంచరీతో

# రికార్డుల మోత

భారత మహిళల క్రికెట్ జట్టు ఐసీసీ వన్డే ప్రపంచ కప్‌లో మూడు ఓటముల తరువాత విజయం సాధించింది. డి.వై పాటిల్ క్రికెట్ స్టేడియంలో జరిగిన గ్రూప్ స్టేజీ మ్యాచులో న్యూజిలాండ్‌పై విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో ఓపెనర్ స్మృతి మంధానా సెంచరీతో చెలరేగి పలు రికార్డులు తన పేరిట లిఖించుకుంది. మంధానా 95 బంతుల్లో 109 పరుగులు చేసి 10 ఫోర్లు, 4 సిక్సర్లు బాదింది. ఈ ఇన్నింగ్స్‌తో స్మృతి మహిళల వన్డేల్లో అత్యధిక సెంచరీలు చేసిన బ్యాటర్ల జాబితాలో రెండో స్థానానికి చేరుకుంది. ఆమెతో పాటు మరో ఓపెనర్ ప్రతీకా రావల్ సెంచరీ ఇన్నింగ్స్‌లతో టీమ్ ఇండియా సెమీ స్ వైపు అడుగులు వేసింది. స్మృతి మంధానా ఈ అద్భుతమైన సెంచరీతో పలు రికార్డులు సాధించింది. తన వన్డే కెరీర్‌లో స్మృతి మంధానా 14వ సెంచరీ సాధించింది. దీంతో మంధానా న్యూజిలాండ్ సూజీ బేట్స్ (13 సెంచరీలు)ను అధిగమించి ఆస్ట్రేలియా బ్యాటర్ మెగ్ లానింగ్ (15 సెంచరీలు) తర్వాత రెండో స్థానానికి చేరుకుంది. అంతర్జాతీయ క్రికెట్ ఫార్మాట్‌లలో స్మృతి మంధానాకు (టెస్ట్, వన్డే, టీ20) మొత్తం 17వ సెంచరీ ఇది. ఈ ఘనతతో ఆమె అంతర్జాతీయ క్రికెట్‌లో సెంచరీల పరంగా మెగ్ లానింగ్‌తో సమానంగా నిలిచింది. ప్రపంచ కప్ 2025లో ఇది మొదటి సెంచరీ, కాగా మొత్తం ప్రపంచ కప్‌లలో స్మృతి మంధానాకు ఇది మూడో సెంచరీ. ఈ సెంచరీతో వరల్డ్ కప్ శతకాలలో ఆమె భారత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్‌తో సమానంగా నిలిచింది. మంధానా తన ఓపెనింగ్ భాగస్వామి ప్రతీకా రావల్‌తో కలిసి 212 పరుగులు జోడించి మహిళల ప్రపంచ కప్‌లో భారత్ తరపున అత్యధిక ఓపెనింగ్ భాగస్వామ్యం సైతం నెలకొల్పింది. ఈ ఏడాది స్మృతి మంధానా ఇప్పటివరకు 29 సిక్సర్లు కొట్టింది. ఆమె 2017లో 28 సిక్సర్లు కొట్టిన దక్షిణాఫ్రికాకు చెందిన లిజెల్ లీ రికార్డును బద్దలు కొట్టింది.



# మొదలు కాబోతున్న భారత్- ఆస్ట్రేలియా టీ20 సిరీస్



భారత్ - ఆస్ట్రేలియా మధ్య మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ జరుగుతోంది. ఇప్పటికే భారత్ రెండింటిలో ఓడిపోయి సిరీస్ వదులుకుంది. శనివారం ఆఖరి వన్డే ఆడబోతోంది. దీని తరువాత, రెండు జట్ల మధ్య టీ20 సిరీస్ కూడా జరగనుంది. భారత్-ఆస్ట్రేలియా మధ్య టీ20 సిరీస్ అక్టోబర్ 29న కాన్‌బెర్రాలో జరిగే మొదటి మ్యాచ్‌తో ప్రారంభమవుతుంది. టీ20 సిరీస్‌లో భారత జట్టుకు సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్‌గా వ్యవహరిస్తారు. ఆస్ట్రేలియాతో జరిగే టీ20 సిరీస్ కోసం కొంతమంది ఆటగాళ్ళు వన్డే సిరీస్ తర్వాతే టీ20 జట్టులో భాగమవుతారు. మిగిలిన ఆటగాళ్లు టీ20 సిరీస్ ప్రారంభానికి ముందు ఆస్ట్రేలియా రాజధాని కాన్‌బెర్రాకు చేరుకున్నారు. ఆస్ట్రేలియా పర్యటనలో భారత వన్డే జట్టుకు రోహిత్ శర్మ స్థానంలో శుభ్‌మన్ గిల్ కెప్టెన్‌గా వ్యవహరించాడు. భారత్, ఆస్ట్రేలియా మధ్య జరిగిన ఈ మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో రెండు మ్యాచ్‌లు జరిగాయి. టీమ్ ఇండియా రెండు మ్యాచ్‌లలోనూ ఓడిపోయింది. ఆస్ట్రేలియా ఈ సిరీస్‌లో 2-0 తో ఆధిక్యంలో ఉంది. వన్డే సిరీస్‌లో చివరి మూడవ మ్యాచ్ సిడ్నీలో శనివారం జరగనుంది. కెప్టెన్‌గా తొలి టెస్టు సిరీస్‌లో మంచి ఆటతీరుతో ఆకట్టుకున్న శుభ్‌మన్‌గిల్ వన్డే కెప్టెన్‌గా ప్రూవ్ చేసుకోలేకపోయాడు. జరిగిన రెండు మ్యాచ్‌లలో మొదటి మ్యాచ్‌లో బ్యాటింగ్ వైఫల్యంతో ఓడిపోయారు. టాప్ ఆర్డర్ మొత్తం ఫెయిల్ అయ్యింది. రెండో మ్యాచ్‌లో బ్యాటింగ్ బౌలింగ్ ఫర్వాలేదనిపించినా ఫీల్డింగ్ లోపాలు కారణంగా మ్యాచ్‌ను జారవిడుచుకున్నారు. రెండు మ్యాచ్‌లలో కూడా కోహ్లీ పరుగులు చేయకుండానే పెవిలియన్ బాటపట్టాడు. మూడో మ్యాచ్‌లో గెలిచి ఆత్మవిశ్వాసంతో టీ 20 మ్యాచ్ సిరీస్ ఆడాలని టీమిండియా చూస్తోంది. అంతే కాకుండా వన్డే సిరీస్ క్లీన్ స్వీప్ కాకుండా గెలిచేందుకు ప్లాన్‌లు వేస్తోంది. భారత జట్టుసూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), శుభ్‌మన్ గిల్ (వైస్ కెప్టెన్), అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, నితీష్ కుమార్ రెడ్డి, శివమ్ దూబే, అక్షర్ పటేల్, జితేశ్ శర్మ (వికెట్ కీపర్), వరుణ్ చక్రవర్తి, జస్ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్, కుల్దీప్ యాదవ్, హర్షిత్ రాణా, సంజు సామ్సన్ (వికెట్ కీపర్), రింకు సింగ్, వాషింగ్టన్ సుందర్.ఆస్ట్రేలియా జట్టు మిచ్ మార్ష్ (కెప్టెన్), సీన్ అబాట్, జేవియర్ బార్ట్‌లెట్, టిమ్ డేవిడ్, బెన్ ద్వార్‌షూస్, నాథన్ ఎల్లిస్, జోష్ హేజిల్‌వుడ్, ట్రావిస్ హెడ్, జోష్ ఇంగ్లిస్ (వికెట్ కీపర్), మాథ్యూ కుహ్నెమన్, మిచెల్ ఓవెన్, మాథ్యూ షార్ట్, మార్కస్ స్టోయినిస్, ఆడమ్ జంపా.

# కుల్దీప్, అక్షర్లతో జట్టు సరైన కూర్పు

**• పీయూష్ చావ్లా, హర్భజన్ సింగ్ సూచన**

భారత క్రికెట్‌లో, ముఖ్యంగా ప్రపంచకప్ సమీపిస్తున్న వేళ, జట్టు ఎంపిక ఎప్పుడూ చర్చనీయాంశమే. ఆస్ట్రేలియాతో జరిగిన రెండో వన్డే లో భారత్ ఓటమి పాలైన తరువాత, మాజీ క్రికెటర్ల విమర్శలు మరింత పెరిగాయి. ఈ సందర్భంలో, చెన్నై సూపర్ కింగ్స్ మాజీ స్పిన్నర్స్ ఒకరు చేసిన వ్యాఖ్యలు క్రికెట్ అభిమానులను ఆలోచింపజేసున్నాయి. భారత జట్టు ఫ్లెక్సిబిలిటీ పేరుతో ముగ్గురు అత్యుత్తమ ఆటగాళ్లను ఒకేసారి జట్టులోకి తీసుకోవడంపై సదరు మాజీ స్పిన్నర్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. వారు మరెవరో కాదు, భారత జట్టుకు, చెన్నై తరపున కూడా ఆడిన అనుభవం ఉన్న ప్లేయర్లు పీయూష్ చావ్లా, హర్భజన్ సింగ్. ఆస్ట్రేలియాతో జరిగిన రెండో వన్డేలో భారత్ మధ్య ఓవర్లలో తడబడింది. లోయర్ ఆర్డర్‌లో బ్యాటింగ్ డెప్త్ కోసం ప్రయత్నిస్తున్న క్రమంలో, జట్టు మేనేజ్‌మెంట్ కీలకమైన బౌలర్లను పక్కన పెట్టడంపై చావ్లా దృష్టి సారించారు. ఇందులో అక్షర్ పటేల్ , వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్ లు ఉన్నారు. "ఈ ముగ్గురు ఆటగాళ్లలో (అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్) ఇద్దరిని మాత్రమే తుది జట్టులో ఉంచాలి" అంటూ పీయూష్ చావ్లా అభిప్రాయపడ్డారు. చావ్లా తన అభిప్రాయాన్ని మరింత వివరిస్తూ, జట్టు కూర్పు విషయంలో స్పష్టత అవసరమని తెలిపారు. భారత జట్టులో ఒక నాణ్యమైన, వికెట్ తీయగల స్పెషలిస్ట్ స్పిన్నర్ ఉండడం అత్యవసరం. కాబట్టి, కుల్దీప్ యాదవ్ను తప్పక ఆడించాలి. వాషింగ్టన్ సుందర్, అక్షర్ పటేల్ ఇద్దరూ బ్యాటింగ్ చేయగల ఆల్‌రౌండర్లే. అయితే, ఒకేసారి ఇద్దరిని ఆడించడం వల్ల జట్టులో బౌలింగ్ విభాగం బలం తగ్గుతుందని చావ్లా అన్నారు. ఈ



సిరీస్‌లో కుల్దీప్ యాదవ్‌కు బదులుగా వాషింగ్టన్ సుందర్‌ను తీసుకున్నారు. సుందర్ బ్యాటింగ్ చేయగలడనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నారని, అయితే దీనివల్ల ఒక అద్భుతమైన వికెట్ టేకింగ్ స్పిన్నర్‌ను కోల్పోయామని చావ్లా ఆవేదన వ్యక్తం చేశారు. "అక్షర్ పటేల్ ఇప్పటికే బౌలింగ్, లోయర్ ఆర్డర్ బ్యాటింగ్‌తో జట్టుకు అవసరమైన సమతుల్యతను అందిస్తున్నాడు. అతడికి తోడుగా వికెట్ తీయగల కుల్దీప్ యాదవ్ను ఎంచుకోవాలి. సుందర్‌ను తీసుకుంటే, అది కేవలం 'జట్టులో ముగ్గురు స్పిన్నర్లు' అనే సంఖ్యను పెంచడమే తప్ప, మ్యాచ్ గెలిపించే నాణ్యమైన బౌలింగ్ అందించదు" అంటూ విమర్శలు గుప్పించాడు. జట్టు ఎంపికలో భారత్ 'వికెట్ టేకింగ్ ఆప్షన్స్' కంటే 'ఆల్‌రౌండర్ సామర్థ్యాన్ని' ఎక్కువగా పరిగణలోకి తీసుకుంటోందని చావ్లా విమర్శించారు. ఒక ఫాస్ట్ బౌలింగ్‌కు అనుకూలించే పిచ్‌పై, నలుగురు సీమర్లు, ఇద్దరు స్పెషలిస్ట్ స్పిన్నర్లు (కుల్దీప్, అక్షర్) ఉండటం సరైన కూర్పు అవుతుందని ఆయన సూచించారు. మొత్తంగా, ఆస్ట్రేలియా చేతిలో ఎదురైన ఓటమి, ముఖ్యంగా బ్యాటింగ్ వైఫల్యం, బలహీనమైన బౌలింగ్ కాంబినేషన్ అని మాజీలు చెబుతున్నారు. ప్రపంచకప్ ముందు జట్టు కూర్పుపై ఈ విమర్శలు తీవ్ర చర్చకు దారి తీసే అవకాశం ఉంది.



# సౌండ్ కంట్రోల్‌లో పెట్టుకో..

## 'అఖండ-2' బ్లాస్టింగ్ రోర్ వీడియో విడుదల

సౌండ్ కంట్రోల్‌లో పెట్టుకో... ఏ సౌండ్‌కు నవ్వుతానో... ఏ సౌండ్‌కు నరుకుతానో నాకే తెలియదు.. కొడకా.. ఊహకు కూడా అందదు.. అంటూ నందమూరి బాలకృష్ణ చెప్పిన మాస్ అండ్ పవర్‌ఫుల్ డైలాగ్స్‌తో అఖండ-2 తాండవం బ్లాస్టింగ్ రోర్ వీడియో నందమూరి అభిమానులను విశేషంగా అలరిస్తోంది. శుక్రవారం బ్లాస్టింగ్ రోర్ పేరిట అఖండ-2 మేకర్స్ ఓ వీడియోను విడుదల చేశారు. 56 సెకన్ల పాటు కొనసాగిన ఈ బ్లాస్టింగ్ వీడియోలో బాలకృష్ణ మోస్ట్ మాసివ్ సంభాషణలు సోషల్ మీడియాలో ఇప్పటికే హల్‌చల్ చేస్తున్నాయి.డిసెంబరు 5న థియేట్రికల్ రిలీజ్ కానున్న ఈ చిత్రానికి మాస్ చిత్రాల దర్శకుడు బోయపాటి శ్రీను నిర్దేశకుడు. రామ్ ఆచంట, గోపి ఆచంట, 14 రీల్స్ ప్లస్, ఎం తేజస్విని నందమూరి ప్రజెంట్స్ లో ఈ చిత్రం తెరకెక్కుతోంది. ఇంతకు ముందు బాలకృష్ణ, బోయపాటి కలయికలో వచ్చిన విజయవంతమైన చిత్రం 'అఖండ'కు సీక్వెల్‌గా ఈ చిత్రం రూపొందుతోంది. ఇటీవల విడుదలైన టీజర్‌కు అనూహ్య స్పందన రావడంతో చిత్రంపై మరింత అంచనాలు పెరిగాయి. తమన్ సంగీతాన్ని అందిస్తున్న ఈ చిత్రంలో సంయుక్త, ఆది పినిశెట్టి, హర్షాలి మల్హోత్రా ముఖ్యపాత్రల్లో కనిపిస్తారు.


# శ్రీలంకలో పెద్ది పాట షూటింగ్




మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ తన తదుపరి చిత్రం పెద్ది కోసం శ్రీలంకకు బయల్దేరారు. 'ఉప్పెన' ఫేమ్ డైరెక్టర్ బుచ్చి బాబు సానా దర్శకత్వం వహిస్తున్న ఈ భారీ చిత్రంపై అంచనాలు ఆకాశాన్ని అంటుతు న్నాయి. సినిమా షూటింగ్ కోసం హీరో రామ్ చరణ్ మరియు డైరెక్టర్ బుచ్చి బాబు సానా శ్రీలంకకు బయల్దేరారు. సమాచారం ప్రకారం, రేపటి నుండే అక్కడ పెద్ది షూటింగ్ ప్రారంభం కానుంది. ఈ శ్రీలంక షెడ్యూల్‌లో, టీమ్ పెద్ది కొన్ని కీలకమైన సన్నివేశాలను, ఒక పాటను చిత్రీకరించనుంది. శ్రీలంకలోని అద్భుతమైన లొకేషన్లలో హీరో చరణ్, హీరోయిన్ జాన్వీ కాంబినేషన్లో ఈ పాటను షూట్ చేయడానికి చిత్రబృందం ప్లాన్ చేసింది. అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ సినిమా మ్యూజికల్ అప్‌డేట్ గురించి కూడా ఒక ఆసక్తికరమైన వార్త బయటకు వచ్చింది. శ్రీలంకలో ఈ షూటింగ్ షెడ్యూల్ చురుకుగా పూర్తి చేసిన వెంటనే, ఈ సినిమా నుండి మొదటి సింగిల్‌ను విడుదల చేయడానికి మేకర్స్ ఎ÷-లాన్ చేస్తున్నారు. విశేషమేమిటంటే, ఈ మొదటి సింగిల్ పాటలో శ్రీలంకలో చిత్రీకరించిన అద్భుతమైన విజువల్స్‌ను జత చేయనున్నారు. దీంతో, సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి.

# ఆడియోతోనే అదరగొట్టారు...

## 'స్పిరిట్' గ్లింప్స్ వచ్చేసింది!




పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, సంచలన దర్శకుడు సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్‌లో రాబోతున్న 'స్పిరిట్' సినిమా నుంచి అభిమానులకు అదిరిపోయే అప్‌డేట్ వచ్చేసింది. ప్రభాస్ పుట్టినరోజును పురస్కరించుకుని గురువారం రాత్రి చిత్ర బృందం 'ది సౌండ్ స్టోరీ ఆఫ్ ది ఫిల్మ్ స్పిరిట్' పేరుతో ఒక ప్రత్యేకమైన గ్లింప్స్‌ను విడుదల చేసింది. విజువల్స్ లేకుండా కేవలం ఆడియోతోనే సినిమాపై అంచనాలను ఆకాశాన్నంటించింది ఈ గ్లింప్స్.1 నిమిషం 31 సెకన్ల నిడివి ఉన్న ఈ సౌండ్ గ్లింప్స్‌లో, ఒక ఐపీఎస్ అధికారి అయిన ప్రభాస్‌ను అరెస్ట్ చేస్తున్న సన్నివేశాన్ని కేవలం సంభాషణలు, శబ్దాల ద్వారా అద్భుతంగా ఆవిష్కరించారు. "వీడి గురించి విన్నాను%ౌ% యూనిఫాం ఉన్నా లేకపోయినా బిహేవియర్‌లో తేడా ఉండదు%ౌ% చూద్దాం ఈ ఖైదీ యూనిఫాంలో ఎలా ఉంటాడో!" అంటూ ప్రకాశ్ రాజ్ చెప్పే వాయిస్ ఓవర్, సందీప్ వంగా మార్క్ రైటింగ్‌ను గుర్తుచేసింది.ఇక ఈ గ్లింప్స్‌కే హైలైట్‌గా నిలిచింది చివర్లో ప్రభాస్ చెప్పిన డైలాగ్. "మిస్టర్ సూపరింటెండెంట్%ౌ% నాకు చిన్నప్పటి నుంచి ఒక బ్యాడ్ హ్యాబిట్ ఉంది%ౌ%" అంటూ ఆయన చెప్పిన ఒక్క డైలాగ్‌తోనే ఈ సినిమాలో ఆయన పాత్ర ఎంత తీవ్రంగా, మొరటుగా ఉండబోతుందో స్పష్టమైంది. ఈ డైలాగ్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.సినిమా సౌండ్ డిజైన్‌పై మాట్లాడిన చిత్ర దర్శకుడు సందీప్ రెడ్డి వంగా ఒక ఆసక్తికరమైన విషయాన్ని పంచుకున్నారు. "సాధారణంగా సినిమా షూటింగ్ పూర్తయ్యాక నేపథ్య సంగీతం అందిస్తారు. కానీ 'స్పిరిట్' కోసం మేం షూటింగ్‌కు ముందే 70 శాతం సౌండ్‌ట్రాక్‌ను సిద్ధం చేశాం. ఆ సౌండ్ ఆధారంగానే షాట్లను చిత్రీకరించబోతున్నాం" అని తెలిపారు. భారతీయ సినీ చరిత్రలో ఇదొక అరుదైన ప్రయోగమని సినీ వర్గాలు అంటున్నాయి.టి-సిరీస్, భద్రకాళి పిక్చర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ భారీ యాక్షన్ డ్రామాలో వివేక్ ఒబెరాయ్, త్రిప్తి దిమ్రీ, ప్రకాశ్ రాజ్, కాంచన కీలక పాత్రలు పోషిస్తున్నారు. ప్రస్తుతం ప్రీ-ప్రొడక్షన్ పనులు చివరి దశలో ఉండగా, త్వరలోనే చిత్రీకరణ ప్రారంభం కానుంది. ఇక, ప్రస్తుతం ప్రభాస్ 'ది రాజా సాబ్', 'ఫౌజీ' సినిమాలతో బిజీగా ఉన్నారు. వీటితోపాటు త్వరలోనే 'స్పిరిట్' షూటింగ్‌లో పాల్గొననున్నారు. ఈ చిత్రాన్ని 2026లో ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయడానికి నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు.



# శర్వా.. లుక్ మామూలుగా లేదుగా!

టాలీవుడ్ లో పెద్దగా గాసిప్స్ కు చోటివ్వని అతికొద్ది మంది హీరోలలో శర్వానంద్ ఒకరు. ఏదైనా సినిమా వస్తే తప్ప బయట కనిపించడు. నటుడిగా విభిన్నమైన కథలు, పాత్రలతో ప్రేక్షకులను మెప్పిస్తుంటాడు. కానీ, ఈసారి సోషల్ మీడియాలో చేసిన ఒక పోస్ట్ మాత్రం అందరినీ ఒక్కసారిగా షాక్‌కు గురిచేసింది. లేటెస్ట్ ఫోటోషూట్‌కు సంబంధించిన కొన్ని స్టిల్స్ ఇప్పుడు ఇంటర్నెట్‌ను హీటెక్కిస్తున్నాయి. ఎప్పుడూ చాలా డీసెంట్‌గా, క్లాసీగా కనిపించే శర్వానంద్, ఈసారి పూర్తిగా రూట్ మార్చాడు. ఆయన షేర్ చేసిన ఫోటోలు బ్లాక్ అండ్ వైట్ థీమ్‌లో ఉన్నాయి. అన్నింటిలోనూ ఆయన షర్ట్‌లెస్ లుక్‌లో కనిపించడం విశేషం. ఫిట్‌గా మారిన బాడీ, ఇంటెన్స్ ఎక్స్‌ప్రెషన్స్‌తో శర్వా చాలా స్టైలిష్‌గా, హాట్‌గా కనిపిస్తున్నాడు. ఈ మేకోవర్ చూసి ఫ్యాన్స్ ఫిదా అయిపోతున్నారు.ఈ ఫోటోలు కేవలం ఒక సాధారణ ఫోటోషూట్ లా అనిపించడం లేదు. దీని వెనుక ఏదో బలమైన కారణమే ఉండి ఉంటుందనిపిస్తోంది. ముఖ్యంగా, ఆయన రీసెంట్‌గా అనౌన్స్ చేసిన 'బైకర్' సినిమా కోసం ఈ రేంజ్‌లో ట్రాన్స్‌ఫార్మ్ అయ్యాడా అనే చర్చ మొదలైంది. ఆ సినిమాలో డర్ట్ బైక్ రేసర్‌గా కనిపించనున్నాడు కాబట్టి, దానికి తగ్గట్టుగా ఫిజిక్‌ను రెడీ చేసుకుని ఉంటాడని ఫ్యాన్స్ అంచనా వేస్తున్నారు. ఈ డెడికేషన్ చూసి అందరూ ఆశ్చర్యపోతున్నారు. అంతే కాకుండా రీసెంట్ గా శర్వా OMI% పేరుతో ఒక బ్రాండ్ ను స్టార్ట్ చేశారు. ఇక దాని లోగో కూడా ఫోటో షూట్ లో హైలెట్ అయ్యింది. ఈ పోస్ట్ పెట్టిన క్షణాల్లోనే సోషల్ మీడియాలో వైరల్ అయింది. నెటిజన్లు, ఫ్యాన్స్ కామెంట్లతో హోరెత్తిస్తున్నారు.



# సిఎం రేవంత్ రెడ్డితో నటుడు నారా రోహిత్ భేటీ



ముఖ్యమంత్రి సిఎం రేవంత్ రెడ్డితో ప్రముఖ నటుడు, ఎపి సిఎం చంద్రబాబునాయుడి సోదరుడి కుమారుడు నారా రోహిత్ సమావేశం అయ్యారు. ఈనెల 30న జరిగే తన వివాహానికి రావాలని నారా రోహిత్ సిఎం రేవంత్‌ను ఆహ్వానించారు. కాగా, నటి శిరీషను నారా రోహిత్ ఈనెల 30న పెళ్లి చేసుకోబుతున్న సంగతి తెలిసిందే. నేటి నుంచి మొదలయ్యే హల్దీ వేడుకలకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. 26వ తేదీన పెళ్లికొడుకు వేడుక, 28వ తేదీన మెహందీ వేడుక జరగనుండగా 30వ తేదీన రాత్రి 10.35 గంటలకు కుటుంబ సభ్యులు, సన్నిహితులు సమక్షంలో వారి వివాహం జరగనుంది. వివాహానికి అన్ని ఏర్పాట్లు పూర్తి కాగా, ఈ వేడుకలో ఎపి సిఎం చంద్రబాబు నాయుడుతో సహా, పలువురు మంత్రులు, అన్ని పార్టీల ముఖ్య నేతలు, పలువురు సినీ ప్రముఖులు హాజరు కానున్నారు.

# జీవితంలో ముందుకెళ్లాలంటే అది కూడా ముఖ్యమే!



చాలా మంది సెలబ్రిటీలు ఇండస్ట్రీలో ఉండే మానసిక ఒత్తిళ్ల గురించి అప్పుడప్పుడు పలు ఇంటర్వ్యూలలో బయటపెడుతూ ఉంటారు. అలా తాజాగా బాలీవుడ్ ఇండస్ట్రీలో యంగ్ హీరోయిన్ గా రాణిస్తున్న సారా అలీ ఖాన్ కూడా మానసిక శ్రేయస్సు గురించి తాజా ఇంటర్వ్యూలో ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. సైఫ్ అలీ ఖాన్ కూతురు సారా అలీ ఖాన్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. "బాలీవుడ్ లో ఉండే ఒత్తిళ్ళ మధ్య మనసుని జాగ్రత్తగా చూసుకోవడం,శరీరాన్ని జాగ్రత్తగా చూసుకోవడం చాలా ముఖ్యం అని నేను గ్రహించారు.. ఇప్పటి జనరేషన్ వారి మానసిక శ్రేయస్సు గురించి మాట్లాడడం చాలా సంతోషకరం. కానీ వాళ్లు ట్రీట్మెంట్ తీసుకోవడానికి మాత్రం సంకోచిస్తున్నారు.. ఈ అంతరాన్ని తగ్గించడం కోసం మనం శారీరక ఆరోగ్యం గురించి మాట్లాడినట్లుగానే మానసిక శ్రేయస్సు గురించి కూడా మాట్లాడుకోవాలి.మానసిక శ్రేయస్సు గురించి అవగాహన కల్పించడం చాలా ముఖ్యం. ఉదాహరణకు విద్య ద్వారా అవగాహన కలిగించే నాయకత్వాన్ని వహించడం చాలా ముఖ్యం. ప్రజా ప్రతినిధులు,కార్యాలయాలు, కుటుంబాలు ఇలాంటి మానసిక చికిత్స గురించి బహిరంగంగా మాట్లాడినప్పుడు వారిలో ఉన్న భయం తొలగించడానికి సహాయపడుతుంది. అయితే సహాయం కోరడం అనేది బలానికి సంకేతమే కానీ బలహీనత కాదు అని తెలుసుకోవాలి. మనం దానిని ఎంతగా బలపరుస్తామో మానసిక ఆరోగ్యానికి అంత దగ్గర అవుతాం.. ఫీల్ గుడ్ విత్ ఫియామా మెంటల్ వెల్ బీయింగ్ సర్వే ప్రకారం..55 శాతం మంది ఇండియన్స్ ఇప్పటికీ ట్రీట్మెంట్ అనేది కేవలం బలహీనుల కోసమే అని అనుకుంటున్నారు. ఇక నేను నా వేగాన్ని తగ్గించుకోవాల్సిన అవసరం వచ్చినప్పుడు మానసిక శ్రేయస్సు యొక్క ప్రాముఖ్యతను అర్థం చేసుకున్నాను.

# ఓటిటిలోకి 31న వస్తోన్న కొత్తలోక




చిన్న చిత్రంగా విడుదలై రికార్డులు తిరగరాసింది 'కొత్తలోక: చాప్టర్ 1' కేవలం మౌత్ టాక్‌తోనే బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపించిందీ సినిమా. ఈ మూవీ ఎప్పుడెప్పుడు ఓటీటీలోకి వస్తుందా? అని అభిమానులు ఎదురుచూశారు. తాజాగా వారి ఎదురుచూపులకు ఫుల్‌స్టాప్ పెడుతూ జియో హాట్‌స్టార్ అధికారిక ప్రకటన విడుదల చేసింది. అక్టోబర్ 31 నుంచి స్ట్రీమింగ్ కానున్నట్లు తెలిపింది. తెలుగు, మలయాళం, తమిళ, హిందీతో పాటు బెంగాలీ, మరాఠీలలోనూ ఇది స్ట్రీమింగ్ కానున్నట్లు తెలుపుతూ ఓ పోస్టర్ విడుదల చేసింది. చంద్ర అలియాస్ నీలి (కల్యాణి ప్రియదర్శన్) అతీంద్రియ శక్తులు కలిగి ఉంటుంది. ఒక మిషన్‌లో ఆమె త్రుటిలో శత్రువుల నుంచి తప్పించుకుంటుంది. దీంతో చంద్ర స్వీడన్ నుంచి బెంగళూరుకు షిఫ్ట్ అయ్యి తన గురించి ఎవరికీ తెలియకుండా ఒక కేఫ్‌లో పనిచేస్తూ ఉంటుంది. ఆమె పక్కింట్లో ఉండే సన్నీ (నస్లేన్) ఆమెతో స్నేహం పెంచుకుంటాడు. మరోవైపు ఇన్‌స్పెక్టర్ నాచియప్ప గౌడ (శాండి మాస్టర్), అతడి బాస్ మానవ అవయవాల అక్రమ రవాణా చేస్తుంటారు. అనుకోకుండా తారసపడిన చంద్రపై నాచియప్పకు అనుమానం కలుగుతుంది. మరి ఆ తర్వాత అతడు ఏం చేశాడు? అసలు చంద్ర ఎవరు..? ఆమెను చూసి సన్నీ ఎందుకు అంతగా భయపడ్డాడు? అనేది చిత్ర కథ.ప్రపంచవ్యాప్తంగా ఈ మూవీ రూ.300 కోట్లకు పైగా వసూలు చేసింది. అంతేకాదు, అత్యధిక వసూళ్లు రాబట్టిన తొలి మలయాళీ చిత్రంగానూ రికార్డు సృష్టించింది.